వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 20 నవంబర్ 2025 | 16 పేజీలు








# మారేడుమిల్లిలో మరో ఎన్‌కౌంటర్

7మంది మావోయిస్టు హతం

మృతుల్లో ముగ్గురు మహిళలు

రంపచోడవరం చేరుకున్న హిడ్మా కుటుంబ సభ్యులు..?

మృతదేహాలను అప్పగించే అవకాశం..

2లో

ములుగు జిల్లా క్రైం బ్యూరో, ప్రభాతవార్త :

అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవి ప్రాంతంలో మరో ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 7గురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మంగళవారం ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ మావోయిస్టు అగ్రనేత హిడ్మా అతని భార్య రాజేతోపాటు మరో ఆరుగురు మృతిచెందిన సంఘటన మరువక ముందే మరోమారు మారేడుమిల్లి అటవీప్రాంతం కాల్పుల మోతతో దద్దరిల్లింది. భుదవారం జరిగిన ఎన్ కౌంటర్లో మెట్టూరి జోగారావు ఆలియాస్ టెక్ శంకర్ (శివ) మృతిచెందాడు. శ్రీకాకులం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం బాతుపల్లి గ్రామానికి చెందిన జోగారావు రెండు దశాబ్ధాలుగా మావోయిస్టు ఉద్యమంలో పనిచేస్తు అంచెలంచెలుగా ఎదిగాడు. ప్రస్తుతం ఆంద్ర ఒరిస్సా బోర్డర్ ( ఏఓవి) స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడిగా పనిచేస్తున్నాడు.



2లో

## కొండ దంపతులకు డబుల్ తలనొప్పి

తూర్పులోకి చొరబడుతున్న పశ్చిమ జర్నలిస్టులు

జర్నలిస్టుల డబల్ బెడ్ రూమ్ పంపకాల్లో కొత్త చిక్కులు

లోపాయికారికంగా ఫైనల్ లిస్టుకు ప్రయత్నాలు

సోషల్ మీడియా వేదికగా చిందులేస్తున్న తూర్పు తమ్ముళ్లు

వరంగల్ తూర్పు జర్నలిస్తులపై సవతి తల్లి ప్రేమేనా

సగానికి పైగా జర్నలిస్టులకు మొండి చెయ్యేనా

కొండా దంపతుల చుట్టూ డబుల్ బెడ్రూమ్స్ పంచాయితీ

వరంగల్ బ్యూరో ప్రభాతవార్త : వరంగల్ తూర్పులో జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూం పంపకాలు కొండ దంపతులకు కొత్త చిక్కులు తెచ్చి పెడుతున్నాయి. హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం కొందరి జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తామని జరిగిన ప్రచారంతో గందర గోళాన్ని సృష్టిస్తున్నాయి. లోపాయి కారికంగా పంపకాల లిస్టు తయారు చేస్తున్నారనే ప్రచారంతో తూర్పు జర్నలిస్టుల్లో ఆగ్రహ ఆవేశాలు రేకేత్తుతున్నాయి.

## ఎమ్మెల్యేకు డబుల్ బెడ్ రూమ్‌ల రగడ

క్యాంపు కార్యాలయం ముందు పేదల ధర్నా

పోలీసుల జోక్యం పేదల ఆందోళన తొలగింపు

జిల్లా కేంద్రంలో డబుల్ ఉద్రిక్తత



2లో

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త

ఎంతో కాలంగా వేచి చూస్తున్న డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు విషయంలో బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. గతంలో భూపాలపల్లి పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ కేటాయిం చబడిన లబ్ధిదారులు తమ పేర్లు కేటాయించబడిన లిస్టులలో తమ పేర్లు లేవంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్యాంప్ కార్యాలయం ముందు బుధవారం సాయంత్రం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు.

## కమ్యూనిస్టులు ఒకే వేదికపై ఉద్యమించాలి

ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా పార్టీలే

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి

ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల బస్సు జాతా

భూపాలపల్లి, ప్రభాతవార్త దేశంలో 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, దేశంలో కమ్యూనిస్టులంతా ఒకే వేదికపై పోరాడి మతతత్వ బిజెపి పార్టీని గద్దెదించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా సిపిఐ బస్సు జాతాను జోడే ఘాటులో ప్రారంభమై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ కు చేరుకుంది.



2లో

# కొండ దంపతులకు డబుల్ తలనొప్పి

తూర్పులోకి చొరబడుతున్న పశ్చిమ జర్నలిస్టులు

జర్నలిస్టుల డబల్ బెడ్ రూమ్ పంపకాల్లో కొత్త చిక్కులు

లోపాయికారికంగా ఫైనల్ లిస్టుకు ప్రయత్నాలు

సోషల్ మీడియా వేదికగా చిందులేస్తున్న తూర్పు తమ్ముళ్లు

వరంగల్ తూర్పు జర్నలిస్టులపై సవతి తల్లి ప్రేమేనా

సగానికి పైగా జర్నలిస్టులకు మొండి చెయ్యేనా

కొండా దంపతుల చుట్టూ డబుల్ బెడ్రూమ్స్ పంచాయితీ

వరంగల్ బ్యూరో నవంబర్ 19 ప్రభాతవార్త

వరంగల్ తూర్పులో జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూం పంపకాలు కొండ దంపతులకు కొత్త చిక్కులు తెచ్చి పెడుతున్నాయి. హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం కొందరి జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తామని జరిగిన ప్రచారంతో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. లోపాయి కారికంగా పంపకాల లిస్టు తయారు చేస్తున్నారనే ప్రచారంతో తూర్పు జర్నలిస్టుల్లో ఆగ్రహ ఆవేశాలు రేకెత్తుతున్నాయి. తూర్పు జర్నలిస్టుల డబల్ బెడ్రూమ్స్ లోకి కొందరు పశ్చిమ జర్నలిస్టులు పాలు కోసం రావడంపై భిన్నాభి ప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పంపకాల్లో అన్యాయం జరిగితే ఊరుకో మని సోషల్ మీడియా వేదికగా తూర్పు జర్నలిస్టు తమ్ముళ్లు కయ్యానికి కాలు దువ్వుతున్నారు.

### తూర్పు జర్నలిస్టుల కోసం

వరంగల్ నియోజవర్గం దేశాయిపేట ప్రాంతంలో జర్నలిస్టుల కోసం గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్రూమ్స్ పంపకాల్లో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. డబుల్ బెడ్ రూమ్స్ పంపకాల్లో పశ్చిమ నియోజకవర్గం



జర్నలిస్టులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా ఇస్తున్నారన్న ప్రచారం జోరుగా జరుగుతుంది. జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూమ్స్ ఇష్టారాజ్యంగా పంపకాలు చేయడం ఏంటని చర్చలు జరుగుతున్నాయి. డబుల్ బెడ్ రూమ్స్ విషయంలో తూర్పు జర్నలిస్టులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని తెగేసి చెబుతున్నారు. డబుల్ బెడ్ రూమ్స్ కోసం మరో మారు పోరాటానికి సిద్ధపడుతున్నారు.

### కొత్త చిక్కులే

డబల్ బెడ్ రూమ్ పంపకాల్లో వరంగల్ పశ్చిమ జర్నలిస్టులకు పార్టీ కార్యక ర్తలకు పంపకాలు చేస్తే కొండా దంపతులు కొత్త చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుందని పార్టీ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పరిస్థితులు అనుకూలంగా లేవని ఇప్పుడు తూర్పు జర్నలిస్టులతో వైరం ఎందుకనే వాదనలు ఉన్నాయి. తూర్పు నియోజకవర్గం లో విధులు నిర్వహిస్తూ ఓటు హక్కు కలిగి ఉన్న పాత్రికేయులకు డబుల్ బెదురూమ్స్ పంపిణీ చేస్తే మెరుగని చెబుతున్నారు. బెడ్ రూమ్స్ పంపకాలను పాత్రికేయుల్లో 5మెన్ కమిటీ వేసి జర్నలిస్టులకే అప్పజెప్పితే బెటర్ అని అభిప్రాయాలు ఉన్నాయి. అనవసరమైన వివాదాలు ఎందుకని శ్రేయోభిలాషులు అభిమానులు పాత్రికేయ రాజకీయ సీనియర్లు సూచిస్తున్నారు.

# మారేడుమిల్లిలో మరో ఎన్‌కౌంటర్

7మంది మావోయిస్టు హతం.. మృతుల్లో ముగ్గురు మహిళలు

రంపచోడవరం చేరుకున్న హిడ్మా కుటుంబ సభ్యులు..?

మృతదేహాలను అప్పగించే అవకాశం..

ములుగు జిల్లా క్రైం బ్యూరో, ప్రభాతవార్త : ప్రస్తుతం ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ ( ఏవోబి) స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నాడు.మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావుకి గార్డు పనిచేసి ప్రస్తుత డివిజన్ కమిటీ సభ్యురాలిగా జ్యోతి అలియాస్ సరిత( బూరుగులంక) సిజిలోని కిష్టారం ఏరియా.జేగురుకొండకు చెందిన సురేష్ అలియాస్ రమేష్ లోకేష్ వాసు అనిత షమ్మిలు ఉన్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.ఎన్ కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో భారీ పేలుడు పదార్థాలను మందుగుండి సామగ్రిని పోలీసు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 2తి 47 రైఫిల్స్ తి 47 మ్యాగజైన్లు 5 త్తి 47 మ్యాగజైన్ల మందుగుండి సామాగ్రి 72రౌండ్లు శీతీతీలి తుపాకులు 5 శీతీతీలి రైఫిల్ మందుగుండి సామాగ్రి 34 రౌండ్లు 303 రైఫిల్ డిటోనేటర్ల ఇతర కిట్ బ్యాగ్ లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

### మృతదేహల తరలింపులో గోప్యత..

మారేడుమిల్లి అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ మృతిచెందిన మృతదేహల తరలింపులో పోలీసులు గోప్యత వహించినట్లు తెలిసింది.ఎన్ కౌంటర్ అనంతరం మృతదేహలను రంపచోడవరం ప్రభుత్వ వైద్యశాలకు తరలించే క్రమంలో మీడియా అటువైపుగా రాకుండా ముందస్తు పథకం ప్రకారమే ప్రెస్ మీట్ పెట్టి మీడియా దృష్టిని మళ్లించినట్లు సమాచారం. మృతదేహలను మీడియాకు చూపించేందుకు పోలీసులు నిరాకరించినట్లు తెలిసింది.

### మృతదేహలకు పోస్టుమార్టం..

మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్లో మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా అతని భార్య మృతదేహంతో పాటు మరో ఆరుగురుకి పోస్టుమార్టం పూర్తి చేసారు.విజయవాడ నుండి వచ్చిన వైద్యులు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో అత్యంత భద్రత నడుమ తతంగం పూర్తిచేసారు.

### రంపచోడవరం చేరుకున్న హిడ్మా బంధువులు, కుటుంబ సభ్యులు..

మావోయిస్టు అగ్రనేత హిడ్మా కుటుంబ సభ్యులు రంపచోడవరంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు.ఎన్ కౌంటర్లో మృతిచెందిన కుటుంబ సభ్యులు ముందుగా పోలీసు ఉన్నతాధికారులను సంప్రదించగా వారంచిదరిని భారీ భద్రత నడుమ ప్రత్యేక వాహనంలో వైద్యశాలకు తరలించి అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనం ( కంటేనర్ ) ఉంచినట్లు తెలిసింది.వారిని కలిసేందుకు ప్రయత్నించినా భద్రతా బృందం అనుమతి ఇవ్వలేదు.వారిని కలిసేందుకు ఎందుకు అనుమతి ఇవ్వడంలేదని ప్రశ్నించిన మిడియాకు ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు లేవని సమాధానం చెప్పినట్లు తెలిసింది.పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహలను అప్పగించే అవకాశం ఉంది.కాగా మావోయిస్టు మోస్టు వాంటెడ్ నేత మడివి హిడ్మా బ్లెడ్ శాంపిల్ కలెక్ట్ చేసి హిడ్మా తల్లి బ్లెడ్ శాంపిల్ కలెక్ట్ చేసి నిర్ధారణ ( డిఎన్ ఏ) టెస్టు కోసం ల్యాబ్ పంపినట్లు ఊహగానాలు వినిపించాయి.

## కమ్యూనిస్టులు

# ఒకే వేదికపై ఉద్యమించాలి!!

ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా పార్టీలే

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు

భూపాలపల్లిలో ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల బస్సు జాతా..

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త దేశంలో 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, దేశంలో కమ్యూనిస్టులంతా ఒకే వేదికపై పోరాడి మతతత్వ బీజేపీ పార్టీని గద్దె దించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా సిపిఐ బస్సు జాతాను జోడే ఘాటులో ప్రారంభమై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ కు చేరుకుంది. ఈ జాత సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆటపాటలతో అలరించారు. అంతకంటే ముందు మంజూరు నగర్ లో బైక్ ర్యాలీ ద్వారా నాయకులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 100 సంవత్సరాలు ప్రజల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటాలు చేసిందని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వేల ఎకరాల భూములను పంచిన ఘనమైన చరిత్ర అని కొనియాడారు. ఇతర పార్టీలు అధికారంలో ఉంటే ఉంటారు లేదంటే కనుమరుగైపోతారు కానీ ప్రజా సమస్యలపై 100 సంవత్సరాలు ప్రజల పక్షాన పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రస్తుత తరుణంలో కమ్యూనిస్టులంతా ఒకే వేదికపై ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు. దేశంలో మతతత్వ బీజేపీ 12 సంవత్సరాలు అధికారంలో ఉండి ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను ఎన్కౌంటర్ చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులంతా ఉద్యమించాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఫైళ్ల శాంతికు మార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోట పలుకుల రమేష్, సతీష్, ప్రవీణ్, సుగుణ, జిల్లా సమితి సభ్యులు జి శ్రీనివాస్, మాతంగి రామచందర్, శ్రీకాంత్, జోసెఫ్ పట్టణ సహాయ కార్యదర్శిలు పల్లి కృష్ణ జాఫర్, తో పాటు సుమారు వెయ్యి మంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు

# డబుల్ బెడ్ రూమ్‌ల రగడ

క్యాంపు కార్యాలయం ముందు పేదల ధర్నా

పోలీసుల జోక్యం పేదల ఆందోళన తొలగింపు

జిల్లా కేంద్రంలో డబుల్ ఉద్రిక్తత

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త

ఎంతో కాలంగా వేచి చూస్తున్న డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు విషయంలో బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. గతంలో భూపాలపల్లి పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ కేటాయించబడిన లబ్దిదారులు తమ పేర్లు కేటాయించబడిన లిస్టులలో తమ పేర్లు లేవంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్యాంప్ కార్యాలయం ముందు బుధవారం సాయంత్రం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. గతంలో తమకు ప్రభుత్వం అన్ని విధాలుగా పరిశీలన చేసి డబుల్ బెడ్ రూమ్ కేటాయించగా కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దుచేసి ఇతరులకు కేటాయించడం అక్రమం అని ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న లబ్దిదారుల సమస్యను భూపాలపల్లి ఎమ్మెల్యే గుర్తించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఆందోళన చేస్తున్న గతంలో డబుల్ బెడ్ రూమ్ ఎంపికైన లబ్దిదారులను పోలీసులు బలవంతంగా లాక్కొని చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఈ సంఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 416 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో డ్రా తీసి 409 మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగింది. దీంతో గతంలో డబుల్ బెడ్ రూమ్ ల కోసం ఎపికైన వారి పేర్లు గల్లంత కావడంతో వారు ఆందోళన చేయడం జరిగింది. కాగా బుధవారం కేవలం డ్రా పేరుతో కాంగ్రెస్ ఎమ్మెల్యే, అతని అనుచరుల పేర్లను జాబితాలో చదివి అలాంటి మెంట్ చేయడం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది కాంగ్రెస్ కు చెందిన దళారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లక్షలాది రూపాయలకు అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయంలో డబుల్ బెడ్ రూమ్ విషయంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పలువురు పాత లబ్దిదారులు హెచ్చరించారు.

# సింగరేణిలో స్క్రాప్ దొంగతనాలు

వరుస దొంగతనాలతో సింగరేణి ఆందోళన !!

ఏరియా వర్క్ షాప్ లో దొంగలకు సహకారం

ఎం విచారణ జరుగుతున్న విజిలెన్స్ పోలీస్ విభాగం

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త సింగరేణి ప్రాంతంలో ఖరీదైన ముడి ఖనిజాలను దోపిడీ దొంగలు అక్రమంగా వరుసగా దోచుకుంటున్నారు. సింగరేణి సంస్థకు సంబంధించిన ఖరీదైన ఖనిజ సంపద దోపిడి కావడం గత కొంతకాలంగా చర్చనీయాంశంగా మారింది. సింగరేణి సంస్థకు సంబంధించిన విలువైన ఆస్తులను పరిరక్షించడం కోసం నియమించబడిన సింగరేణి సెక్యూరిటీ గార్డ్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు లు పూర్తిగా విఫలమవుతున్నారని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. సింగరేణి సంస్థకు చెందిన ఆస్తులను పరిరక్షించడంలో సింగరేణి విఫలం కావడంతో పాటు ఆ సంస్థకు చెందిన ఉద్యోగులు దోపిడీ దొంగలకు సహకరిస్తాడంతో గత కొంతకాలంగా దొంగతనాలు భూపాలపల్లి ఏరియాలో తరచు జరుగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. దోపిడీ దొంగలు విలువైన ఇత్తడి, ఆర్మూర్ కేబుల్, ఇనుప సామాను తదితర సింగరేణి సామాగ్రిని కొంతమంది సింగరేణి ఉద్యోగుల సహకారంతో దోచుకుపోతున్నట్లు తెలుస్తోంది. భూపాలపల్లి ఏరియాలోని వర్క్ షాప్ లో ఇత్తడిని బీరువాలో దాచిపెట్టగా కొంతమంది దొంగలు గోడదూకి బీరువార తెరిచి దోచుకుపోయినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. వాస్తవానికి ఇత్తడి దాచిన విషయం దొంగలకు ఎలా బయటపడిందని అనే విషయం విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నారు. వాస్తవానికి యంత్ర పరికరాల్లో గలిగిన ఇత్తడిని సంబంధిత ఏరియా వర్క్ షాప్ కు చెందిన ఉద్యోగులు వెలికి తీసి దాచిపెట్టగా అట్టి విషయం దొంగలకు తెలియడం అట్టి ఇత్తడిని దోసుకుపోవడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసిపి టు, కిటికే 5 గని వద్దగల ఆర్మూర్ కేబుల్ స్క్రాప్ ను దొంగలు ఎత్తుకెళ్లగా సెక్యూరిటీ విభాగం అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. పటిష్టమైన సెక్యూరిటీ గార్డు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఉన్నప్పటికీ దొంగలు సింగరేణి సంస్థకు చెందిన ఆస్తులను దోచుక పోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దోపిడి దొంగలతో సంబంధిత ఉద్యోగులు సెక్యూరిటీ సిబ్బంది చేతులు కలిపే ఇటువంటి దొంగతనాలకు సహకరిస్తారని అనుమానాలు తావిస్తున్నవి. ఈ విషయంలో ఇప్పటికే భూపాల్ పల్లి పోలీసులతోపాటు సింగరేణి విజిలెన్స్ విభాగం విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా వరుస దొంగతనాల విషయంలో సింగరేణి ఓ సెక్యూరిటీ గార్డ్ ను ప్రవేట్ సెక్యూరిటీ గాను బదిలీ వేటు వేసినట్లు సమాచారం తెలిసింది.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో స్త్రీశక్తి దివస్ కార్యక్రమం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 19 (ప్రభాతవార్త) :**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కాకతీయ విశ్వవిద్యాలయ శాఖ ఆధ్వర్యంలో "స్త్రీ శక్తి దివస్"సందర్భంగా బుధవారం సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే ప్రతాపరెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రర్ రామచంద్రం హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ప్రొఫెసర్ ఇస్తారీ ఈసీ మెంబర్ రమా, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బిక్షాలు, ముఖ్యవక్తగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాచర్ల



రాంబాబు మాట్లాడుతూ భారతదేశ ఎందరో వీరులను వీరమాతలను ప్రసవించిన పవిత్ర భూమి అని ఆ గౌరవనీయులలో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి అత్యున్నత స్థానంలో నిలిచిన వీరనారి అని పేర్కొన్నారు. 1857 స్వాతంత్ర సమరంలో ఆమె పోషించిన పాత్ర బ్రిటిష్ అణిచివేతకు ఎదురొడ్డ ప్రాణాలు అర్పించిన త్యాగం నేటి యువతకు శాశ్వత స్ఫూర్తి అన్నారు. రాణి లక్ష్మీబాయి నాయకత్వం ధైర్యం దేశభక్తి ప్రతీభారత యువతి యువకుడు ఆకలింపు చేసుకోవాల్సిన విలువ అని, స్వీయబలం స్వీయరక్షణ సమాజసేవ పట్ల అవగాహన పెంపొందించడం శ్రీ శక్తి దివస్ యొక్క ముఖ్యలక్ష్యం అని పేర్కొన్నారు. భారత సమాజ నిర్మాణంలో మహిళలపాత్ర అపురూపమైందని రుద్రమదేవి, చెన్నమ్మ అహల్యాబాయి హోల్కర్ రాణి దుర్గావతి వంటి వీరనారులను స్మరించుకుంటూ మహిళా శక్తి అపారమని అమ్మాయిలు రుద్రమదేవిలా ఎదిగితే అణిచివేతకు ఎక్కడ చోటు ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, కార్యదర్శి మేకల జ్ఞానేశ్వర్, యూనివర్సిటీ ఇన్చార్జి నిర్మల రాజేష్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి అంబాల కిరణ్, చెట్ల సతీష్, మెరుగు సాయికుమార్, అఖిల్, సాగర్, మధు, విష్ణువర్ధన్, రిత్విక్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్‌బీ కళాశాలలో ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 19 (ప్రభాతవార్త) :**
స్థానిక లాల్ బహదూర్ కళాశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే వారోత్సవాలలోభాగంగా వ్యాసరచన పోటీ, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈసందర్భంగా బుధవారం కళాశాలలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథ పాలకులు, కమిటీ కన్వీనర్ యన్.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హెచ్.అరుణరావు పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని విషయ పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. గ్రంథాలయం ఆధునిక దేవాలయాలు అందులో ఉన్న పుస్తకాలు వేదాలు ఋగ్వేదము, యజుర్వేదం, సామవేదము, అధర్వణ వేదము ఈ వేదాలు అత్యంత ప్రాచీన గ్రంథాలు దేవతలు అని అన్నారు. ఈ ప్రదర్శనలో ఆధునిక పోటీ పుస్తకాలు, ఎన్సైక్లోపీడియా, బ్రిటానిక అట్లస్, అగ్రికల్చరల్ ల్యాండ్ యుసేజ్, సిటిజన్ షిప్ పాఠాలు, ఇన్సైట్స్, సైంటిఫిక్ టెక్నాలజీ డిక్షనరీ, స్పోర్ట్స్ డిక్షనరీ, యన్‌సీసీ డైరెక్టరీస్, మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ మోస్ట్ పవర్ఫుల్ ఉమెన్ ఆఫ్‌ద 20సెంచరీ అనే పుస్తకాలతోపాటు గ్రేట్ లీడర్స్ బుక్స్ సైంటిఫిక్ బుక్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లను కలిసిన జేఏసీ నాయకులు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 19 (ప్రభాతవార్త) :**
కాకతీయ యూనివర్సిటీలో నూతనంగా నియమాకమైనటువంటి కేయూ జేఏసీ నాయకులు వీసీ ప్రతాపరెడ్డి, రిజిస్ట్రర్ రామచంద్రం లను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి కాకతీయ యూనివర్సిటీలో ఉన్నటువంటి సమస్యల గురించి చర్చించారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి యూనివర్సిటీ సమస్యలను



పరిష్కరిస్తామన్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగిన వాటికి కాకతీయ యూనివర్సిటీ జేఏసీ అండగా నిలుస్తుందని కాకతీయ యూనివర్సిటీ జేఏసీ విద్యార్థుల సంక్షేమంకోసం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకోసం విద్యార్థులకు రావలసినటువంటి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ల కోసం ప్రభుత్వం నిరుద్యోగులకు ఇవ్వాల్సినటువంటి ఉద్యోగ అవకాశాలకోసం నిరంతరంగా యూనివర్సిటీ కేంద్రంగా అనేక ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి. తిరుపతి, వైస్ చైర్మన్ కేతపాక ప్రసాద్, కన్వీనర్ కందికొండ తిరుపతి, కో-కన్వీనర్ కల్లేపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి బోస్కొ నాగరాజు, సహాయ కార్యదర్శి ధారావత్ సూర్య, కోశాధికారి రేగుల నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 19 (ప్రభాతవార్త) :**
పిడిఎస్యు 23వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బుధవారం సుబేదారి ఆర్ట్స్ కాలేజ్ వద్ద పిడిఎస్యు నాయకులు కార్యకర్తలు వాల్ రైటింగ్ చేశారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు రాచర్ల బాలరాజు వాల్ రైటింగ్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 10,11,12 వ తేదీలలో విప్లవాల కిల్ల వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర 23వ పిడిఎస్యు మహాసభలను విజయవంతం చేయాలని, విద్యార్థి మేధావి వర్గాలను ఆయన కోరారు. ఈ




సభల విజయవంతం కోసం ఆర్థికంగా హార్దికంగా సకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పిడిఎస్‌యు అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్, జిల్లా నాయకులు అజయ్, రాజేష్ అనిల్, కళ్యాణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా గ్రంథాలయ వారోత్సవాలు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 19 (ప్రభాతవార్త) :**
జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగాధిపతి, సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెనింగ్ డైరెక్టర్ డా.మేఘనా రావు, వ్యక్తిగత, వృత్తిపరమైన విజయాల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యత" అనే అంశంపై విద్యార్థులకు ఒక ప్రత్యేక అవగాహన సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన పద్ధతులు, ఉదాహరణలు వివరించారు. అలాగే పోటీ పరీక్షల్లో ఆంగ్ల బాషాను సమర్థవంతంగా ఎలా నిర్వహించుకోవాలి అనే విషయంపై కూడా విద్యార్థులకు విలువైన చిట్కాలను అందించారు. ఈ సెషన్‌లో సుమారు 70మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి లైబ్రరీ ఇన్‌చార్జ్ ఐజాక్ ప్రభాకర్, లైబ్రరీ అసిస్టెంట్ జవహర్, లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం భాగంలో "డిజిటల్ యుగంలో లైబ్రరీల ప్రాముఖ్యత" అనే అంశంపై రంగోలి పోటీ" నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరవేణి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.కృష్ణవేణి, మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.కె.బిక్షలు వ్యవహరించారు. న్యాయనిర్ణేతలు రంగోలి పోటీలో మొదటి, రెండవ బహుమతులను ప్రకటించారు.



## నేరాలు-దారుణాలు

## రక్తపు మడుగులో వృద్ధురాలు

**హత్యచేసి ఉంటారని ఫిర్యాదు : ఎస్సై చిర్ర రమేష్‌బాబు**

**నెల్లికుదురు,నవంబర్ 19, (ప్రభాతవార్త)**
మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఓ వృద్ధురాలు హత్యకు గురైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..రామన్నగూడెం గ్రామానికి చెందిన మృతురాలు కుమార్తె కొయ్యేడి సరిత ఇచ్చిన ఫిర్యాదులో



తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు కల్లెపు పద్మ (62) రామన్నగూడెంలో తమ ఇంటివద్దనే ఉంటున్నదని,తాను తనభర్త సుధాకర్ బతుకుదెరువు కోసం హైద్రాబాద్‌లో ఉంటున్నామని,ఇంటిలో ఒంటరిగా ఉంటున్న తన తల్లి బుధవారం ఉదయం 8గంటలైనప్పటికి లేచి ఇంటిముందు ముగ్గుపెట్టకుండా ఉన్నక్రమంలో ఇంటిపక్కవారు అనుమానంతో ఇంటిలోకి వెళ్ళి చూడగా మా తల్లి రక్తపు మడుగులో మృతి చెంది ఉందని.ఈ విషయాన్ని హైద్రాబాద్‌లో ఉంటున్న మాకు సమాచారం అందివ్వడంతో మేమువచ్చి చూడగా మా తల్లి రక్తంతో కాళ్ళకు,మెడకు గాయాలైనట్లుగా ఉన్నాయని,మాతల్లిని ఎవ్వరో గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసి ఉంటారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెంబర్తిలో టాటాఏస్ వాహనం బోల్తా

**జనగామ రూరల్, నవంబరు 19 (ప్రభాతవార్త) :**
వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై పెంబర్తి గ్రామంలోని



పొన్నాల లక్ష్మయ్య కోళ్లఫారాల వద్ద టాటాఏస్ వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఈ ఘటనలో వాహన డ్రైవర్‌కు తీవ్రగాయాలు కాగా, చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా, కూరగాయల లోడుతో వెళ్తున్న ఈ వాహనం టైరు పగలడం వల్లే వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో వాహనం రోడ్డుపై అడ్డుగా పడటంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**గార్ల,నవంబర్19,(ప్రభాతవార్త):**
గార్ల మండలకేంద్రానికి చెందిన వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రానికి చెందిన మాధ సత్యనారాయణ తన తండ్రికి చెందిన మూడెకరాల భూమిలో అన్నదమ్ములు తన వాటా పంచడంలేదని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని మనస్తాపం చెందిన సత్యనారాయణ ఈ నెల 18న గడ్డిమందు తాగగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించగా అ క్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు మృతుని బార్య అనిత పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కాటారం వార్త

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ పడకల ఇండ్లు

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

అర్హులైన నిరుపేదలను పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇండ్లు ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో భాస్కరగడ్డ వద్ద నిర్మించిన 416 రెండుపడకల ఇళ్లకు 409 లబ్ధిదారుల ఎంపికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి డ్రా నిర్వహించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్లు అందించాలనే దృఢ సంకల్పంతో అర్హులైన లబ్ధిదారుకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను ఎంపిక చేయడం జరిగిందనలని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒత్తిడులకు లొంగకుండా ఇల్లు లేని




నిరుపేదలకు రెండు పడకల ఇళ్లను అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఈ నియోజక వర్గంలో ఇళ్ళ నిర్మాణాలు మొదలెట్టి మధ్యలో వదిలేసిన 1800 ఇళ్లకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ప్రత్యేక అనుమతి తో సుమారు 170 కోట్ల రూపాయలు నిధులతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి స్థాయి లో నిర్మించి అందచేస్తామని తెలిపారు. ఇంకా నిధులు అవసరమైతే డియంఎఫ్టి నిధుల ద్వారా పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి నాలుగు దశలలో విచారణ చేపట్టిన తరువాతనే పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. నేడు. 408 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో 390 మందికి కేటాయించామని, 13 మంది గైర్హాజరయ్యారని, ఇద్దరిని అనర్హులుగా గుర్తించామని, ముగ్గురు మరణించారని తెలిపారు. ఇండ్లు నిర్మాణం జరిగి సంవత్సరాలు గడుస్తున్నందున అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సరఫరా, ఇతరత్రా పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడలో ఇందిరా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం

**-ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు**

కాటారం, నవంబర్ 19, ప్రభాతవార్త



భారతరత్న, ఉక్కు మహిళ, తొలి మహిళా, ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు సొంత గ్రామమైన ధన్వాడలో ఇందిరా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోడిగే గిరీష్, చీకట్ల వెంకటేష్, తోట కిషోర్, బుర్రి సుధాకర్, పుట్ట రాజేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కంకణాల రఘునందన్ రెడ్డి, ఒడిపిలవంచ మాజీ సర్పంచ్ కోడి రవికుమార్, కొండ్ర శివ, శ్రీకాంత్, చిటూరి రాజేష్, గణేష్, కొండ్ర శ్రీకాంత్, చింటూ, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ పిఎంశ్రీ నిధులలో అవినీతి..?

**-డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆత్కూరీ శ్రీకాంత్**

**-వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్..!**

మల్హర్‌రావు, నవంబర్ 19, ప్రభాతవార్త



మల్హర్ రావు మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో పిఎంశ్రీ నిధుల విషయంలో అవినీతి జరిగిందని వాటి విషయమై జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం హక్కు చట్టం ద్వారా అడిగిన కూడా కాలయాపన తప్ప ఇప్పటివరకు సమాచారాన్ని ఇచ్చే ఉద్దేశంతో విద్యాశాఖ ఉన్నట్లుగా కనిపించడం లేదని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆత్కూరీ శ్రీకాంత్ వాపోయారు. బుధవారం కొయ్యూరు లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎడ్లపల్లి మోడల్ స్కూల్లో అత్యధిక శాతం ఎస్సీ ఎస్టీ బిసీ మైనార్టీ పిల్లలు చదువుతున్నారని విద్యలో పురోగమనం జరగాలని ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నిధుల నుంచి ఒక స్కీమ్ గా వెనుకబడిన జిల్లాల్లో 150 కి పైగా మెజారిటీ విద్యార్థులు ఉన్నటువంటి స్కూల్స్ ని ఎంచుకొని 2023 నుంచి పిఎంశ్రీ నిధులను జిల్లా వ్యాప్తంగా ఇవ్వటం జరుగుతుందని కానీ విద్యార్థుల భవిష్యత్తు మార్చాల్సినటువంటి కనీస బాధ్యత కలిగినటువంటి ప్రధానోపాధ్యాయుల నుంచి విద్యాశాఖ జిల్లా అధికారి వరకు విద్యార్థుల విద్యా విషయమై వచ్చినటువంటి నిధుల వివరాలు ఇప్పటివరకు సమాచారం ఇవ్వటానికి జిల్లా విద్యాశాఖ ఎటువంటి ఆసక్తి చూపటం లేదని దాదాపు గత సంవత్సరం 20 లక్షల రూపాయల నిధులు వచ్చినట్లుగా తెలుస్తుందని కానీ మోడల్ స్కూల్ అభివృద్ధిలో ఆ నిధుల పూర్తి వినియోగం జరగకుండా దారి మళ్లినట్లు మాకు పూర్తిస్థాయి అనుమానాలు ఉన్నాయని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్ ఆరోపించారు. విద్యార్థులకు న్యాయం చేకురే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుదామని ఆయన హెచ్చరించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కుమారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, భవనాల శాఖ అధికారులు కనబడుటలేదు

**-అధికారుల జాడ తెలిపిన వారికి సన్మానం చేస్తాం**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

కాటారం, నవంబర్ 19, ప్రభాతవార్త



జిల్లాలో ఎన్నిసార్లు రోడ్లు పాడైపోయినయ్ అని పత్రిక ప్రకటనల ద్వారా అధికారులకు వినతుల ద్వారా తెలియజేసిన ఇప్పటివరకు జిల్లాలో ఒక రోడ్డుని రిపేర్ చేసినట్టుగా కూడా కనిపించిన దాఖలా లేవని పలుసార్లు సంఘాల నాయకులు పార్టీల నాయకులు వివిధ రూపాలలో నిరసనలు తెలియజేసిన అధికారులు మాత్రం కానోస్తలేరని ఆఫీస్‌కి వెళ్లి అడిగితే వరకు మీద ఇక్కడికి వెళ్లారు అక్కడికి వెళ్లారు మీటింగ్‌కి వెళ్లారు అని చెప్తున్నారు తప్పితే పలుసార్లు కార్యాలయానికి వెళ్లిన అధికారులు కనబడుటలేదు ఉన్న అధికారులను కలిస్తే ఫలానా అధికారులను కలవండి అని చెప్పిన వారికి ఫోన్లు చేసిన లిఫ్ట్ చేయడం లేదని కనీసం అధికారులను చూద్దామన్న కనిపించే పరిస్థితి జిల్లాలో లేదని అన్నారు. కాటారం సబ్ డివిజన్ నుంచి మొదలుకొని గ్రామీణ స్థాయి రోడ్లు పూర్తిస్థాయి ధ్వంసం అయిపోయాయని ప్రజాధనం కాంట్రాక్టర్ల జేబుల్లో కంకర పాలు అన్న చందంగా కాంట్రాక్టర్లతోని కుమ్మక్కై పర్యవేక్షణ చేయకుండా ప్రజల రవాణా సౌకర్య సమస్యలను పట్టించుకోకుండా బాధ్యతను మర్చిపోయి డ్యూటీని గాలికి వదిలేసి భవిష్య కాంట్రాక్టర్లు నింపిన జేబులో సొమ్ముతో ఎక్కడైనా ఉన్నారేమో అన్న సందేహాలు కలుగుతున్నాయని ఎన్నిసార్లు పత్రికల ద్వారా సమస్యల్ని ప్రతిబింబించేటట్టుగా ప్రచురించిన అధికారులు చలన లేకపోవడం జిల్లాలో అధికారులు తప్పిపోయారా లేదా కావాలనే కనబడకుండా ఎక్కడికన్నా వెళ్లిపోయారేమో అన్న సందేహాలు కలుగుతున్నాయని అన్నారు. కావున దయచేసి ఈ రోడ్ల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఎవరికైనా ఆర్ అండ్ బి అధికారులు కనబడితే సమాచారం ఇవ్వాలని వారిని వెతికి పట్టుకొని ఇస్తే తగిన సన్మానం చేస్తామని ఆయన వ్యంగస్త్రం వదిలారు.

## మృత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట పరామర్శ

కాటారం, నవంబర్ 19, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మడంలంలోని ఒడిపిలవంచ గ్రామంలో గాడిపెల్లి బానయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని బానయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్, చిట్యాల సమ్మయ్య, నరివెద్ది శ్రీనివాస్, గాలి సడవలి, చీమల వంశీ, జాడి శ్రీశైలం, శ్యామ్ సుందర్, ఆగిరి మహేష్, రాజేంద్రప్రసాద్, ఆత్కూరి శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయ సాధనకు పాటు పడాలి

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి**

**-మహాముత్తారంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు**

మహాముత్తారం, నవంబర్ 19, ప్రభాతవార్త



ఇందిరా గాంధీ ఆశయ సాధనకు పాటు పడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ఐటీ. పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు సూచనల మేరకు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సరస్వతి పుష్కరాల ఉత్సవ సమితి డైరెక్టర్ ముక్కెర రాజమల్లు, ఏఎంసీ డైరెక్టర్ పాగె రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లింగమళ్ల రాజయ్య, మహాముత్తారం యూత్ పట్టణ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు దామెరకుంట తిరుపతి, సీనీయర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క బాబు, తాటి పోషయ్య గౌడ్, మార్క బాబు, చీటూరి అశోక్, ముక్కెర శ్రీను, గడ్డం వెంకట్రాజం, గుండాల మహేందర్, తదితరుల పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

కాటారం, నవంబర్ 19, ప్రభాతవార్త



కాటారం మండలానికి చెందిన మేకల రాజు హైదరాబాద్‌లోని మణికొండలో నూతన గృహన్ని ఏర్పాటు చేసుకున్నారు. బుధవారం వారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించుకున్నారు. కాగా ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్, మాజీ ఎంపీ వేణుగోపాల చారి హాజరయ్యారు. దీంతో మేకల రాజు దంపతులను వారు ఆశీర్వదింపజేశారు.

# రైతుల ధాన్యానికి ప్రభుత్వం భరోసా

**-మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్**

చెన్నారావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన ధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా ఇస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం చెన్నారావుపేట, పాత మగ్దుంపురం, అక్కల్‌చెడ, కోనాపురం, జోజిపేటనారాయణ తండా, గొల్లపల్లి, ముదిగొండ గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో



పర్సన్ ఇన్చార్జి విజయభాస్కర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సీఈఓ రవి, మాజీ ఎంపీపీ వీరా రెడ్డి, మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ కుమార స్వామి, ఏవో గోపాల్ రెడ్డి, మంద యాకయ్య గౌడ్, తప్పెట రమేష్, భూక్య సురేష్ నాయక్, ఈర్యా నాయక్, మల్లా రెడ్డి, భూక్య మోహన్ నాయక్ ,బండి హరీష్, మాధారపు చరణ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు రైతులు పాల్గొన్నారు.

**-అమీనాబాద్ సొసైటీ ఆధ్వర్యంలో..... :** అలాగే అమీనాబాద్ పరిధిలోగల అమీనాబాద్, ఎల్లాయిగూడెం, పాపయ్యపేట, బోజేర్వు , తిమ్మరాయుని పహాడ్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ మురహర రవి, ఏవో గోపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు పెండ్లి మల్లయ్య, డైరెక్టర్స్ మల్లాడి వీరారెడ్డి, మొగిలి వెంకటరెడ్డి, దొంతర బోయిన కొమ్మాలు, బండి స్వరూప మల్లయ్య, మాదారపు నరసయ్య, భూక్యా హుస్సేన్, అనుముల శాంతమ్మ, అనుముల యకాంతం, గద్దల స్వరూప మల్లయ్య, వ్యవసాయ అధికారులు, కిరణ్ మై, కరిష్మా గార్లు కడారి సాయిలు సునీత, జాటోత్ స్వామి, సంఘ కార్యదర్శి పులి రమేష్, ఎల్లయ్య, అశోక్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బాలల వేదింపులు లేని సమాజాన్ని నిర్మించాలి

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

బాలల వేదింపులు లేని నూతన సమాజాన్ని నిర్మించాలని స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అనానరు. బుధవారం నర్సంపేట పట్టణంలోని విజ్ డమ్ పాఠశాలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్, ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ బాలల వేధింపుల నివారణ దినోత్సవం 19 నవంబర్ సందర్భంగా బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపాల్ సయ్యద్ జావిద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలలను ఉద్దేశించి మాట్లాడుచు బాలల వేధింపులు లేని నూతన సమాజాన్ని నిర్మించడానికి సమాజం లోని ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషి



చేయాలని పిలుపు నిచ్చారు.సమాజంలో బాలల, ముఖ్యంగా బాలికల పైన నిత్యం వేధింపులు జరగడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.బాలల పైన లైంగికంగా, శారీరకంగా వేధింపులు, రకరకాలుగా జరిగే హింస లను వ్యతిరేకించాలని కోరినారు.బాలబాలికలు దయిర్యంగా సమస్యలను ఎదిరించాలని, ప్రతిఘటించాలని తెలిపారు.బాలల పైన వేధింపులు, హింసలు జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు పోలీస్ 100 టోల్ ఫ్రీ నంబర్స్ కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్షణ పొందాలని తెలియజేశారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుచు ప్రస్తుతం సమాజం లో బాలల పైన జరుగుతున్న వేధింపులు, రకరకాల హింసల గురించి వివరించినారు.ఇంకా ఈ కార్యక్రమం లో కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ చీఫ్ అడ్వైసర్ నాజియా ఇక్బాల్, ఉపాధ్యాయులు హారిక, సుకన్య, అరుణ, ఎన్ సిసి ఇంచార్జి ప్రశాంత్ మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యత

చెన్నారావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

పాఠశాల గురుకుల విద్యార్థుల చదువులతోపాటు ఆరోగ్యానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ అన్నారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని నారీ మహిళా ఆరోగ్య సంకల్పం కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ గురుకులం బాలికలకు బుధవారం శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఇందులో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ బాలికలు పాఠశాల స్థాయి నుండి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం అందించే విద్య వైద్య కార్యక్రమాలను వినియోగించుకుంటూ చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ తేజస్విని, వరంగల్ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ మమత, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పద్మాబాయి, కార్యదర్శి కర్ర మాలతి రెడ్డి, జిల్లా కార్యదర్శి నూనె పద్మ, నెక్కొంద మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తాడిపత్రి నాగేంద్రమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష, నర్సంపేట పట్టణ అధ్యక్షురాలు ధోని కీర్తన, దేశలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరాగాంధీ సేవలు నేటికి చిరస్మరణీయం

**మండల అధ్యక్షుడు రమేష్**

చెన్నారావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త



దేశ సమగ్రత పేదల సంక్షేమానికి భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ అందించిన సేవలు నేటికీ చిరస్మరణీయమని కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇందిరమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రపంచ స్థాయినేతగా ఎదిగి ఉక్కు మహిళ గా పేరు చరిత్ర లిఖించుకున్న ఇందిరా గాంధీ గరీబీ హటావో నినాదాన్ని దేశమంతా ప్రచారం చేసిందన్నారు. అలాంటి నాయకురాలు ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాజీ ఎంపీపీ, కిసాన్ సెల్ జిల్లా మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శిగా కవిత

దుగ్గొండి, నవంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన వేములపల్లి కవిత తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ ఇటీవల వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం సమావేశం జరిగిందన్నారు. ఈ ఎన్నిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరటి వెంకటరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి, కుమ్మరి యాదగిరి, నేమనూరి రామ్మూర్తి, కందికొండ వేణుగోపాల్, నేమనూరి రాజేందర్, ఇజ్జగిరి దేవేందర్, లింగాల చిత్తరంజన్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతానన్నారు. సంఘాన్ని బలోపేతం చేసే విధంగా నిరంతరం కృషి చేస్తామన్నారు.

## అశోక్ కు మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త



చెన్నారావుపేట మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్‌ను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఫోన్లో బుధవారం పరామర్శించారు. ఇటీవలే అశోక్ తండ్రి జల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే ఈ విషయాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి విచారం వ్యక్తం చేసి నేరుగా అశోక్ కు ఫోన్ చేసి పరామర్శించి మన ధైర్యాన్ని కల్పించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త




రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రవీందర్ విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారిని వివిధ ప్రభుత్వహాస్పిటల్స్ కు రిఫర్ చేశారు చిన్న చిన్న రుగ్మతలకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐ రామకృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**కొంపల్లి, గుడాడ్ పల్లి, నేరేడుపల్లి, గొర్లవీడు గ్రామాలలో**

**వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త:



భూపాలపల్లి మండలం కొంపల్లి, గుడాడ్ పల్లి, నేరేడుపల్లి, గొర్లవీడు గ్రామాలల్లో బుధవారం ఉదయం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం గొర్లవీడు గ్రామం లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ టాయిలెట్ ను ఎమ్మెల్యే ప్రారంబి .ంచారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ పట్టా రద్దు చేయాలి

కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి.

సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

తుమ్మల వెంకట్ రెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** అక్రమ పట్టాను రద్దు చేయాలని, పేదలు నిర్మించుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలి ఇవ్వాలని, సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ములుగు కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా. తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గోవిందరావుపేట మండలం పసర నాగారం రెవెన్యూ పరిధిలో 40 ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ మహిళ పేరున అక్రమంగా పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. 30 ఎకరాల భూమిలో చిన్న సన్న కారు రైతులు సాగులో ఉండగా మిగిలిన 10 ఎకరాల భూమిలో 570 మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని గత ఐదు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈ భూమికి ఆ మహిళకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఈ భూమిని కాజేయడం కోసం దొంగ డాక్యుమెంట్లు సృష్టించి ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి స్థానిక రెవిన్యూ అధికారులను ప్రలోభ పెట్టి అక్రమ పట్టా చేసుకున్నారని తెలిపారు. ఈ భూమిపై ఎవరికి ఎలాంటి హక్కు లేదని ఇది ప్రభుత్వ భూమి అని అన్నారు. పట్టా భూమి రికార్డులలో ఉన్న మహిళ ఏ ఒక్కరోజు కాస్తూ కబ్జాలో లేదని తెలిపారు. రెవిన్యూ అధికారులు పంచనామ నిర్వహించి ఇది ప్రభుత్వ భూమి అని ప్రకటించారని తెలిపారు. గతంలో ఉన్న కలెక్టర్ ఇన్చార్జి ఐటీడీఏ పీవో కృష్ణ ఆదిత్య ఇది ప్రభుత్వ భూమిగా ప్రకటించారని తెలిపారు . ఈ భూమిపై ప్రస్తుత పట్టాదారుకు ఎలాంటి సంబంధం లేదని జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా హైకోర్టులో సైతం కబ్జాదారులు వేసిన పిటిషన్ కొట్టివేశారని పేర్కొన్నారు. లాయర్ వృత్తిని అడ్డం పెట్టుకొని పేదలను రైతులను ఇబ్బందులు పెడుతూ చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని అక్రమంగా సొంతం చేసుకున్న కబ్జాదారుపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే పేదలు నిర్మించుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూమి కోసం సిపిఎం ఇప్పటికే ఎన్నో సార్లు ఆందోళనలు చేసిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అక్రమ పట్టాను రద్దుచేసి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్ ,రత్నం ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కలవల రవీందర్ ,మండల కమిటీ సభ్యులు కడారి నాగరాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, శాఖ కార్యదర్శి శ్రీరామోజు సువర్ణ, చిన్నపెల్లి అశోక్, తిప్పర్తి సరళ ,కోయిల సులోచన, మన్సోజు బ్రహ్మాచారి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద

జిల్లా సంక్షేమ అధికారి తుల.రవి.

హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలని సూచన.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 ను పురస్కరించుకొని "వయోవృద్ధులు స్థానిక ప్రపంచ చర్యను నడిపిస్తున్నారు. మా ఆశయాలు, మా శ్రేయస్సు, మా హక్కులు" అనే థీమ్ తో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ వారోత్సవాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్జెండర్ల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రి నుండి కలెక్టరేట్ వరకు వయోవృద్ధుల హక్కులు, సంక్షేమం పై అవగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి తుల రవి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన వయోవృద్ధులు, వివిధ సమన్వయ శాఖల సిబ్బంది ర్యాలీ పూర్తిచేసిన అనంతరం కలెక్టరేట్ ముందు మానవహారం ఏర్పాటుచేసి అంతా వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం సంక్షేమాధికారి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ... వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద అని, వారే మన భవిష్యత్తుకు బలమైన పునాది అని, అలాంటి వారిని బలహీనులుగా చూడకుండా వారి హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలి అని అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉన్న కాలంలో పెద్దలు అంటే సమాజంలో ఎంతో గౌరవం ఉండేదని, ప్రస్తుతం నేటి ఉరుకుల పరుగుల సమాజంలో వయోవృద్ధులు వృద్ధాశ్రమాల్లో ఉండే పరిస్థితి రావడం బాధాకరం అని అన్నారు. మన ములుగు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వయో వృద్ధులైన తల్లితండ్రులను పట్టించుకోని వారసుల నుండి పట్టాలను రద్దు చేసి మళ్లీ తిరిగి ఆ వయోవృద్ధులైన తల్లితండ్రుల పేరు మీదనే పట్టాలను మంజూరీ చేయడం జరిగిందని అన్నారు. వయోవృద్ధులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం వయోవృద్ధుల సంక్షేమ ఫోరం జిల్లా అధ్యక్షులు పాశం రామ్మూర్తి మాట్లాడుతూ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ములుగు జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడం ఎంతో సంతోషకరం అని, వయో వృద్ధుల రక్షణ, పోషణ చట్టం ఏర్పాటులో కూడా వారి యొక్క సహకారం ఇదేవిధంగా ఉండాలని కోరారు. జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ తరపున వయోవృద్ధులకు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు, కవితా పోటీలు వంటివి ఏర్పాటుచేయడం జరిగిందని, వీటివల్ల వయోవృద్ధుల శారీరక, మానసిక ఉల్లాసానికి ఈ క్రీడలు, పోటీలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. మాకు అన్ని విధాలుగా సహకరించి ఈ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి తుల రవి కి ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమ ఫోరం ములుగు తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా వైద్య. ఆరోగ్య సంక్షేమ శాఖ తరపున మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి వయోవృద్ధులకి నాడి పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల జిల్లా ఫోరం నాయకులు, డి సి పి ఓ ఓంకార్, వయోవృద్ధుల శాఖ ఇంచార్జీ నాగేంద్ర, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి ఎం సి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహనా సదస్సు

**మంగపేట నవంబర్19, ప్రభాతవార్త.** జెడ్పీహెచ్ఎస్ కమలాపురం పాఠశాలలో ఇంచార్జి హెచ్ ఎం ఉప్పతల ప్రసాద్ ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ములుగు వారిచే అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి..స్రవంతి మోనిక బాలికల విద్యా, బాల్య వివాహాలు, ప్రేమ వ్యవహారం చదువు విలువ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఇంచార్జి ప్రసాద్ మాట్లాడుతూ ఆకర్షణ కు లొంగకుండా చదువు పైన శ్రద్ధ పెట్టి ఉన్నత స్థానానికి ఎదగాలని తల్లి తండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమం లో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మోనిక స్రవంతి ఇంచార్జి హెడ్ మాస్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు నరేస్ నాగలక్ష్మి బులక్మి నాగమ్మ రాజేశ్వర్ రావు విద్యార్థులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఆడబిడ్డలకు సారె చీరె అందించడం తెలంగాణ సాంప్రదాయం

సీఎం రేవంత్ రెడ్డి.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులందరికీ సకాలంలో చీరలను పంపిణీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలకు సారె, చిరె ఇవ్వడంసాంప్రదాయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకాటి శ్రీహరి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగిందని, పండుగ వాతావరణంలో చీరలను పంపిణీ చేయాలని సూచించారు. మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి అని, డిసెంబర్9 నాటికిపూర్తిస్థాయిలో చీరలను పంపిణీ చేయాలని ఆదేశించారు. వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సమాఖ్యసభ్యులందరికీ చీరలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పంపిణీ చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వనబోజనాలు



**మంగపేట నవంబర్19, ప్రభాతవార్త** మంగపేట మండలం లోని కమలాపురంలో బుధవారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమం కమలాపురం ఇంటెక్ వెల్ వద్ద ఆర్య వైశ్యులు గోదావరి ఒడ్డున ఘనంగా నిర్వహించడం జరిగింది. కమలాపురంలో ఉదయం 9గంటలకు ప్రారంభించారు. కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధం శెట్టి వైకుంఠం మాట్లాడారు ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వన భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు ఇటువంటి కార్యక్రమాలు చేయడం వళ్ళ కులస్తులు ఒకచోటకు అవకాశం ఉంటుందని సరదాగా కొంత సేపు బందు మిత్రులతో కలిసి ఉండటం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సిద్ధం శెట్టి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణమూర్తి, జిల్లా నాయకులు సిద్ధం శెట్టి లక్ష్మన్ రావు, మండల అధ్యక్షులు సిద్దంశెట్టి కనకారావు కార్యదర్శి అనంతుల రవి,, ట్రెజరర్ సింగిరికొండ శ్రీను ఆర్యవైశ్యులు ,వివిధ గ్రామాల నుండి కుటుంబ సమేతంగా విచ్చేసి ఆటపాటలతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. గౌరవ సలహాదారు నేరెళ్ల బతకయ్య, నేరెళ్ల నరసయ్య శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నడక వల్ల ఆరోగ్యవంతమైన జీవితాన్ని పెంపొందించుకోవచ్చు

ఎస్సై చల్ల రాజు..

**వెంకటాపూర్(రామప్ప)ప్రభాతవార్త :** ప్రతిరోజు ఉదయాన్నే నడవడం వలన మనిషి ఆరోగ్యంగా ఉండటమే కాకుండా జీవితాన్ని పెంపొందించుకోవచ్చని ఎస్సై చల్ల రాజు పేర్కొన్నారు బుధవారం ఉదయం మండల కేంద్రంలోని వెంకటాపూర్!!పాలంపేట ప్రధాన రహదారి గుండా రోజువారి నడిచే వాకర్స్ తో పాల్గొన్నారు, ఆరోగ్య అవగాహనను పెంపొందిస్తున్న వాకర్స్ లకు ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కొట్టి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేకంగా ముద్రించిన టీషర్టులను ఎస్సై చేతుల మీదుగా వారికి అందజేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై చల్లా రాజు మాట్లాడుతూ.. నిత్యం నడక ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, యువత తమ రోజువారీ జీవితంలో వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతిరోజు కొంతసేపు వాకింగ్ చేస్తే శరీరం చురుకుగా మనసు ప్రశాంతంగా ఉంటుందని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇదే సులభమైన మార్గమని అన్నారు. అనంతరం



మామిడిశెట్టి కోటి మాట్లాడుతూ.. నేటి జీవనశైలిలో వ్యాయామం చేసే అలవాటు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు కనీసం అరగంట పాటు వాకింగ్ చేయాలని అన్నారు. వాకర్స్ గ్రూప్‌కు చెందిన సభ్యులు అందించిన ప్రోత్సాహానికి సంతోషం వ్యక్తం చేస్తూ, టీషర్టుల పంపిణీ తమపై ఉన్న నమ్మకానికి గుర్తిగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ టీమ్ బానోత్ యోగి, అజ్మీర రమేష్, మంద రమేష్, వడ్డేపల్లి నగేష్, రెడ్డి శ్రీధర్, ఆకుల సుమన్, పల్నాటి కోటి, మామిడిశెట్టి ధర్మతేజ, పసునూటి నవీన్ లు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుల ఆర్థిక చేయూత

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండలంలోని పాలంపేట గ్రామానికి చెందిన సయ్యద్ ఫయాజ్ గత అక్టోబర్ నెలలో మరణించాడు. అయితే తమతో చిన్నప్పటినుండి చదువు కోవడంతో బాల్య మిత్రులు అందరూ కలిసి ఆర్థికంగా కుటుంబానికి చేయూత నిచ్చారు. తనతో చదువుకున్న పదవ తరగతి 200304 శ్రీ అరవింద విద్యా మందిర్ ములుగు పాఠశాల మిత్రులు 80 మంది కలిసి ...1,08,000/ రూపాయలు ఫయాజ్ కూతురు పేరుపై సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లో జమ చేయడం జరిగింది. మరియు ఫయాజ్ మిత్రుల అభ్యర్థన మేరకు వేదవ్యాస హై స్కూల్ కరస్పాండెంట్ పోశాల వీరమల్లు ఇద్దరు పిల్లలకు ఈ విద్యా సంవత్సరం స్కూల్ ఫీజు మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. మరియు పాలంపేట నుండి వెంకటాపూర్ పాఠశాలకు వెళ్ళుటకు వ్యాన్ ఫీజు మరొక మిత్రుడు దుగ్గిరెడ్డి సురేందర్ రెడ్డి 10,000/ రూపాయలు అట్టి పాఠశాలకు అందజేశారు. పదవ తరగతి పూర్తయి 21 సంవత్సరాలు గడిచినప్పటికీ బాల్యమిత్రుడి అకాల మరణం తర్వాత వారి కుటుంబానికి ఆర్థిక చేయూత అందించినటువంటి మిత్ర బృందానికి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గతంలో కూడా మరొక మిత్రుడు భూక్య సునీల్ చనిపోయినప్పుడు వారి కుటుంబానికి ...1,36,000/ ఆర్థిక సహాయం చేయడం జరిగిందని మరియు ఎప్పుడు ఏ కార్యక్రమం చేపట్టిన నమ్మకంతో సహకరిస్తున్నటువంటి 200304 పదవ తరగతి బ్యాచ్ శ్రీ అరవింద విద్యా మందిర్ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్రులు మలిశెట్టి స్వాతి, సిరివెన్నెల, అన్నం మోహన్ కుమార్, దేవరాజ్, విక్రమ్ రాజ్, తిరుపతి, రాజన్న, రియాజ్ పాల్గొనడం జరిగింది...

# సీనియర్ పాత్రికేయుడు, ఫోటోగ్రాఫర్ అకస్మిక మృతి

నివాళులు అర్పించిన జర్నలిస్టులు ఫోటోగ్రాఫర్ లు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన ప్రముఖ మాజీ దినపత్రిక పాత్రికేయుడు సీనియర్ ఫోటోగ్రాఫర్ మోడేం వెంకటేశ్వర్లు ఆకస్మికంగా మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ మండలానికి సుమారు 15 సంవత్సరాలు పాటు ప్రముఖ దినపత్రికలో పాత్రికేయుడుగా పనిచేసి అందరి మనల్ని పొందాడు .అంతేకాకుండా మంచి ఫోటోగ్రాఫర్ గా తన జీవన శైలిని కొనసాగుచుండగా ప్రతి సంవత్సరం అత్యాధునికమైన పరికరాలు మార్చడం వల్ల పెట్టుబడులు పెట్టలేక ఇబ్బందులు ఏర్పడ్డాయి, గత్యంతరం లేక తన కుటుంబం హైదరాబాద్ కు వలస వెళ్లి జీవిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి



12 గంటల సమయం లో ఆకస్మికంగా వెంకన్నకు గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మరణించాడు. కుటుంబ పెద్ద అయిన వెంకన్న చనిపోవడంతో కుటుంబంతో పాటు గ్రామస్తులు శోకసముద్రంలో మునిగారు. వెంకన్న మరణ వార్త తెలుసుకున్న ప్రముఖ జర్నలిస్టులు ఫోటోగ్రాఫర్లు భౌతిక దేహాన్ని పరామర్శించి నివాళులర్పించారు. వెంకన్నతో తమకున్న అనుబంధాన్ని చర్చించుకున్నారు, కాగా ఫోటోగ్రాఫర్ యూనియన్ నాయకులు వెంకన్న కుటుంబానికి యూనియన్ పరంగా వచ్చే 60 వేల రూపాయల చెక్కును అందించారు, ఇంకా రావలసిన మొత్తాన్ని త్వరలోనే అందిస్తామని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారు కోరారు. వెంకన్న భౌతిక దేహాన్ని పరామర్శించిన వారిలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు (ఐజేయు) జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షఫీ అహ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, దూడబోయిన రాకేష్, పిల్లలమర్రి రాము, దేశిని మహేందర్, వినీల్, భానోత్ యోగి, వేముల సతీష్ గౌడ్, బాలాజీ రవి, తదితరులు నివాళులు అర్పించారు

# ఇందిరా గాంధీకి ఘన నివాళులు

**చిట్యాల, నవంబర్ 19, ప్రభాతవార్త** భారతరత్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతి ని చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి ఆమె శ్రీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఇబ్రహీం, ఏర్పుల పరమేష్, కోనేటి కృష్ణ, బొబ్బల రామ్ రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కోనేటి ఎల్లయ్య, జిట్టా చంద్రకాంత్ బూరుగు కృష్ణా తదితరులు ఉన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

# అరెస్ట్ చేసిన మావోయిస్టు నాయకులను కోర్టులో హాజరు పర్చాలి

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 19** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పరి తిరుపతిని, కేంద్ర నాయకులు దేవ్ జీనీ ఆంధ్రప్రదేశ్ పోలీసుల అదుపులో ఉన్నారని తెలుస్తున్నది. వారికి ప్రాణ ప్రమాదం ఉన్నందున తక్షణమే కోర్టులో హాజరు పరచాల్సిందిగా సిపిఐ(ఎం.ఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏ ఐ కె యం యస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి లు డిమాండ్ చేశారు. నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఎన్ కౌంటర్ అమరులైన వారికీ నివాళులు అర్పించి మాట్లాడారు.ఆయనతోపాటు మరో 50 మందికి పైగా ఆంధ్రప్రదేశ్లో వివిధ సెంటర్లలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టుగా తెలుస్తున్నదన్నారు. తిప్పరి తిరుపతి తో సహా వీరందరికీ ప్రాణం ఉన్నందున వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తక్షణమే స్పందించి ఈ అరెస్టులపై సుమోటోగా తీసుకొని వారిని కోర్టులో హాజరు పరచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ పోలీసులను ఆదేశించవలసిందిగా సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ హైకోర్టుకు విజ్ఞప్తి చేస్తున్నదని అన్నారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘాలు ఈ సంఘటనపై వెంటనే స్పందించి ప్రభుత్వపై ఒత్తిడి తీసుకు రావాల్సిందిగా కోరినారు. కేంద్ర ప్రభుత్వం బూటకపు ఎన్ కౌంటర్స్ ఆపాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు నినదించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు బొమ్మిడి నగేష్, రావుల లింగయ్య, బీరెడ్డి సత్తిరెడ్డి,వేముల శంకర్ మామిడోజు వెంకటేశ్వర్లు, మామిడి ఎల్లయ్య, బి. వి చారి, అంబటి నర్సయ్య, ఏనుగు సత్తిరెడ్డి, కల్లూరి అయోధ్య, సిలువరు జానయ్య, డి. మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 19

మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం నాయకత్వంలో నగరికల్ మెయిన్ సెంటర్ నందు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూపేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలను రూపొందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఉక్కు మహిళ. అధ్యక్షులు ఏసు పాదం సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ బానోత్ వెంకన్న రాచకొండ సునీల్ గౌడ్ లక్ష్మీ మ్నారాయణ పోతుల రవీందర్ గడ్డం స్వామి శిగ శ్రీను గౌడ్ రాచకొండ వెంకన్న గౌడ్ దొడ్డయ్య లింగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# మాజీ యంపిటీసి బల్గూరి సైమన్ కి సతీ వియోగం

శాలిగౌరారం ప్రభాతవార్త నవంబర్ 19



శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామంలో మాజ యంపిటీసి బల్గూరి సైమన్ సతీమణి శ్రీమతి బల్గూరి లలితమ్మ.. అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ వారి భౌతికఖాయంపై పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల నరేష్..,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్ యాదవ్..,మండల నాయకులు మంగదుడ్ల శ్రీనివాస్..,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడ దానయ్య..,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు మాదగోని గోపి.., రామగిరి గ్రామ శాఖ అధ్యక్షులు మొగుల్ల శ్రీను..,నాయకులు బోడ సైదులు.., విళీగీ। మండల నాయకులు చిల్లంశెట్టి సాయి గణేష్.. తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి

**నవంబర్ 26న జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు, ధర్నాలు**

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్**

నవంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26వ తేదీన జిల్లా కలెక్టరేట్, మండల కేంద్రాల్లో జరిగే ప్రదర్శన ధర్నాలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర చట్టం సి 2050 ప్రకారం కొనుగోలు గ్యారెంటీ చేయాలని అన్నారు. రైతులకు వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలన్నారు. రైతులకు వడ్డీ లేని రుణ పథకాన్ని అమలు చేయడానికి ఆర్బిఐ మిగులను నాబార్డుకు బదిలీ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి రాములు, ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి హంసారెడ్డి మాట్లాడుతూ విద్యుత్తు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయరాదని స్మార్ట్ మీటర్లు పెట్టకూడదని, విద్యుత్ బిల్లు 2025ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు 300 యూనిట్ల లోపు గృహ వినియోగదారులందరికీ ఉచిత విద్యుత్తును ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, రైతులు కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే వాణిజ్య ఒప్పందాలు అన్నింటిని రద్దు చేసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ను పెంచాలని 200 రోజుల పని దినాన్ని కల్పించి రోజుకు కూలి 700 రూపాయలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 65 లక్షల పోస్టులను భర్తీ చేయాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు, ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలని, కనీస వేతనాల హక్కును రక్షి ంచాలని, సహజ వనరులపై గిరిజనులకు హక్కులను కాపాడటానికి అటవీ హక్కుల చట్టం పేసా (గిరిజన ప్రాంతాలలో పంచాయితీల విస్తరణ చట్టం) చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ డిమాండ్స్ పై నవంబర్ 26వ తేదీన జిల్లా కలెక్టరేట్ మండల కేంద్రాల్లో జరిగే ప్రదర్శన ధర్నాలలో కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య బి కే ఎం యు జిల్లా నాయకులు వెంకట్రాజం, సిఐటియు నాయకులు బొట్ల చక్రపాణి, పుల్ల అశోక్, ఎన్ రజిత, కారు ఉపేందర్, రాఘవులు లు పాల్గొన్నారు.




## మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ భారత రాజకీయలో ధైర్యానికి ప్రతీక

**జిల్లా గ్రంథాలయం చైర్మన్ అజీజ్ ఖాన్**

ప్రభాతవార్త సుబేదారి:



భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా హనుమకొండలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ .ఈ సందర్భంగా చైర్మన్ ఇందిరా గాంధీ భారత రాజకీయాల్లో ధైర్యానికి ప్రతీక. దేశ ప్రయోజనం కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకున్న నాయకురాలు. సాధారణ ప్రజల జీవితం మెరుగుపడాలి అనే సంకల్పంతో పనిచేసిన ప్రధాని. దేశాన్ని ఒక దిశలో నడిపించడానికి అవసరమైన నిబద్ధత, స్పష్టత, క్రమశిక్షణ ఆమె దగ్గర ఉండేవి.ఇందిరా గాంధీ చూపిన ధైర్యం, నిర్ణయ సామర్థ్యం మనకు మార్గదర్శకం. ఎన్నో నూతన సంస్కరణలు తీసుకు వచ్చి దేశ అభ్యున్నతికి దోహదపడిన ఉక్కు మహిళా అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ శశిజాదేవి, మాజీ కార్పొరేటర్ ఆనంద్, సీనియర్ బొమ్మతి విక్రమ్, నలుబోల సతీశ్, శ్రీనివాస్, గ్రంథాలయ పాలకులు మల్సూర్, సంతోష్, పురుషోత్తంరాజ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ వర్కర్ పెళ్ళికి హృదయపూర్వక సహాయం

ధర్మసాగర్ నవంబర్ 19(ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో మానవత్వం మెరిపించిన ఉదంతం చోటుచేసుకుంది. స్థానికంగా నాగరాజు హోటల్లో పని చేస్తున్న పల్లపు వెంకటేష్ అనే యువకుడి వివాహం త్వరలో జరగనున్నందున హోటల్ యజమాని నాగరాజు ఉదారత చాటుతూ 50వేల రూపాయలు ఇంటి నిర్మాణ ఖర్చులకు గాను1లక్ష రూపాయలను పెళ్లి ఖర్చులకు గాను మొత్తం 1లక్ష 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.పనివారి పట్ల ప్రేమాభిమానాలు సానుభూతిని వ్యక్తం చేస్తూ నాగరాజు చేసిన ఈ సాయంపై గ్రామస్థులు స్థానికులు ప్రశంసలు కురిపించారు.సిబ్బంది కష్టాన్ని గుర్తించి వారి కుటుంబానికి మద్దతుగా ఇంత పెద్ద మొత్తాన్ని ఇవ్వడం తార్కాణమని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా హోటల్ వర్కర్ నాగరాజుకు ఆనందాశ్రువులు పొంగిపొర్లగా మాట్లాడుతూ మనల్ని నమ్ముకుని మన వద్దకు వచ్చి పని చేసే సిబ్బందినీ పనివారీగా కాక కుటుంబ సభ్యులుగా చూసుకున్నప్పుడే యజమానులు గాని సిబ్బంది గాని ఆర్థిక పరిపుష్టి సాధించి సంతోష జీవనాన్ని సాధించగలుగుతారని అన్నారు.హోటల్ వర్కర్ వెంకటేష్ మాట్లాడుతూ తన పెళ్లి ఇంటి నిర్మాణ ఖర్చులకుఆర్థిక సాయం అందించి పెళ్లి ఖర్చుల భారం తగ్గించిన యజమాని సాయం ఎప్పటికీ గుర్తుంచుకుంటానని పత్రిక ముఖంగా యజమానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమాని పోసు నాగరాజు తల్లి పోసు భాగ్యమ్మ హోటల్ వర్కర్లు హోటల్ వర్కర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 10,11,12 తేదీలలో పి డి ఎస్ యు 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు

**హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ సెంటర్లో వాల్ రైటింగ్**

**ప్రారంభించిన పిడిఎస్యు మాజీ జిల్లా అధ్యక్షులు రాచర్ల బాలరాజు**

నవంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




పిడిఎస్యు 23వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, బుధవారం ఆర్ట్స్ కాలేజ్ వద్ద వాల్ రేటింగ్ ని పిడిఎస్యు నాయకులు కార్యకర్తలు వాల్ రైటింగ్ చేశారు. పి డి ఎస్ యు వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు రాచర్ల బాలరాజు వాల్ రైటింగ్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 10,11,12 వ తేదీలలో విప్లవాల కిల్ల వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర 23వ పిడిఎస్యు మహాసభలను విజయవంతం చేయాలని విద్యార్థి మేధావి వర్గాలను ఆయన కోరారు.ఈ సభల విజయవంతం కోసం ఆర్థికంగా హార్దికంగా సకరించాలని కోరారు . ఉమ్మడి వరంగల్ జిల్లా పిడిఎస్యు అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ జిల్లా నాయకులు అజయ్, రాజేష్ అనిల్, కళ్యాణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ నయీంనగర్ యూనిట్ అధ్యక్షులుగా పరికిపండ్ల వేణు, ప్రధాన కార్యదర్శిగా కానుగంటి సుభాష్

ప్రభాతవార్త సుబేదారి:

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నయీంనగర్ యూనిట్ ఎన్నికలు జిల్లా ఎన్నికల అధికారి బేతి శంకర్ లింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణగిరి వీరన్న ల పర్యవేక్షణలో ఎన్నికలు బుధవారం నాడు 53వ డివిజన్ ఆదర్శ కాలనీలోనీ కమ్యూనిటీ హాల్లో జరిగాయి. అధ్యక్షుడిగా పరికిపండ్ల వేణు, ప్రధాన కార్యదర్శిగా కానుగంటి సుభాష్, కోశాధికారిగా గంగారపు యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పరికిపండ్ల వేణు మాట్లాడుతూ ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ పెన్షనర్స్ కు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ జిల్లాలో నయంనగర్ యూనిట్ ను ముందు వరుసలో నిలిచేలా పనిచేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శి సుభాష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

## ఆర్థిక సంక్షోభంలోను అమలవుతున్న సంక్షేమ పథకాలు

**పేదలపాలిట పెద్ద దిక్కుగా నిలిచిన సీఎం సహాయనిధి**

**పార్టీలకు అతీతంగా చెక్కులను పంపిణీ చేస్తున్నాం**

**62 మంది లబ్ధిదారులకు రూ.42 లక్షల చెక్కుల పంపిణీ**

**ఎమ్మెల్యే నాయిని**

నవంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



గతపాలకుల హయాంలో జరిగిన ఆర్థిక సంక్షోభం వల్ల ప్రజలు ఇబ్బంది కలగకూడదని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో జాప్యం చేయడం లేదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి 11 వ మరియు 29 డివిజన్ వరంగల్ మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ.42,59,096/ల కళ్యాణ లక్ష్మి ్మ,షాదీ ముబారక్ చెక్కులను మరియు మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. సహాయం అని కోరి క్యాంపు కార్యాలయం వచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సీఎం సహాయనిధి, ఇతరత్రా సహాయం అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. గతంలో పర్సంటేజ్ లేకుంటే పనులు కాకపోయేవి కానీ పారదర్శకంగా ప్రజా ప్రభుత్వంలో పనులు జరుగుతు న్నాయని తెలిపారు. కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ,లబ్ధిదారుల



# ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

వరంగల్ సిటీ నవంబర్ 19 ప్రభాతవార్త

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లాస్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద ఐఏఎస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వయసులో ఎవరు అసహనానికి గురి కావద్దని కుటుంబంలో సమాజంలో ఉత్సాహంగా వారి సేవలను అందించాలని కోరారు. ఆరోగ్యవంతమైన విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడం కోసం ఈ తరం పిల్లలకి వయోవృద్ధుల అనుభవాలని అందించాలని, జిల్లాలో పైలెట్ గా చేస్తున్న స్ఫూర్తి కార్యక్రమం గురించి వివరిస్తూ ఆసక్తి కలిగిన వయోవృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి జీవిత




పాఠాలను పిల్లలకి అందివ్వాలని అన్నారు. వయోవృద్ధుల కొరకు ప్రత్యేకంగా ఒకరోజు ప్రజావాణి నిర్వహిస్తున్నామని, అట్టి రోజును వయోవృద్ధులు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి బి రాజమణి మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారోత్సవాలు నిర్వహించామని, ఆ కార్యక్రమాలలో వయోవృద్ధులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. వయోవృద్ధులు ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించాలని ఉత్సాహంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అడ్వకేట్ సురేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం గురించి వారికి వివరించి వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా వయోవృద్ధులు డబ్బులు లేక ఇబ్బందులకు గురైతే వారి తరఫున ఉచితంగా కేసు వాదిస్తామని అన్నారు. తల్లిదండ్రులు వారి ఆస్తులను పిల్లలకు గిఫ్ట్ డీడ్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలని సూచించడం జరిగింది. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 కి సంప్రదించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సరితా సిస్టర్ జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యుడు మల్లారెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, సిడిపిఓలు, సూపర్వైజర్లు, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు, జిల్లాలోని పలు వయోవృద్ధుల అసోసియేషన్ ప్రతినిధులు వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## అభ్యుదయ రైతన్నల " రైతు రత్న " అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

### గీసుగొండ మండల వ్యవసాయ అధికారి పి.హరి ప్రసాద్ బాబు

గీసు గొండ ప్రభాతవార్త.



అభ్యుదయ రైతులకు అందజేసేటి రైతు రత్నఖీ అవార్డుల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గీసుకొండ మండల ఏ వో, పి. హరి ప్రసాద్ బాబు తెలిపారు. సుస్థిర, సమీకృత, సేంద్రియ, వాతావరణ ,స్నేహపూర్వక విధానాల్లో విశిష్ట కృషిచేసిన రైతులు ఈ రైతు రత్న అవార్డుకు అర్హులని తెలిపారు. రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను వ్యవసాయ అధికారుల సంఘం పరిశీలించి వారిలో అత్యుత్తమ రైతులను ఎంపిక చేసి " ఏషియన్ పి జి పి ఆర్ సొసైటీకి" పంపనున్నట్లు వారు తెలిపారు. ఈనెల డిసెంబర్ 3, 4 తేదీలలో హైదరాబాదులో జరిగే మహా ఖీ కిసాన్ మేళ ఖీ ఉత్సవాల్లో ఈ అవార్డుల ప్రధానము జరగనుందని చెప్పారు. ఆసక్తి గల రైతులు డిసెంబర్ 20 లోగా దరఖాస్తులు గీసుకొండ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందచేయాలని తెలిపారు.

# నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

### వరల్డ్ టాయిలెట్ డే ర్యాలీనీ ప్రారంభించిన మేయర్ కమిషనర్

### ఉత్తమ సేవలు అందించిన నిర్వాహకుల కు సన్మానం

వరంగల్ సిటీ నవంబర్ 19 ప్రభాతవార్త

వరంగల్ నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. బుధవారం వరల్డ్ టాయిలెట్ డే పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో సెప్టిక్ ట్యాంక్, పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులు శానిటేషన్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని ఉత్తమ సేవలు




అందించిన సెప్టిక్ ట్యాంక్, పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సెప్టిక్ ట్యాంక్ శుభ్రత పై ప్రజలలో అవగాహన కోసం సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీ నీ మేయర్ కమిషనర్ లు సంయుక్తం గా ప్రారంభించారు. సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీ బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కాకతీయ మెడికల్ కళాశాల వరకు బైక్ ర్యాలీ కాకతీయ మెడికల్ కళాశాల నుండి ఖాజీపేట వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమగ్రంగా బహిరంగ మల మూత్రాల విసర్జన రహిత నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. చట్టంలో సూచించిన విధంగా ప్రతి 3 సం. ఒకసారి తప్పని సరిగా ఇంటిలోని పబ్లిక్ టాయిలెట్స్ సైతం సెప్టిక్ ట్యాంక్ ను శుభ్ర పరచుకోవాలని సూచించారు. గతంలో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) వారి సహకారంతో హన్మకొండలోని ఆదర్శ కాలనీలో ప్రయోగాత్మకంగా చేపట్టి విజయవంతం అయ్యామని తెలిపారు. ప్రజలు బహిరంగంగా మల మూత్ర విసర్జనకు చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్ ను వినియోగించు కోవాలని సేకరించిన మలాన్ని అమ్మవారిపేటలో గల ఎఫ్ ఎస్ టి పి కి తరలించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను నరేందర్ భాస్కర్ తో పాటు సూపరిండెంట్ దేవేందర్ ఆస్కి ప్రతినిధి రాజ్ మోహన్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయమ కళాశాల నూతన ప్రిన్సిపాల్గా డా.పి.భాస్కర్

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 19 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నూతన ప్రిన్సిపాల్గా వ్యాయమ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్టు) డాక్టర్ పి.భాస్కర్ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ భాస్కర్ ప్రస్తుత ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆచార్య టి మనోహర్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. గతంలో కూడా డాక్టర్ భాస్కర్ ఈ కళాశాలకు ప్రిన్సిపాల్ గా పని చేశారన్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ భాస్కర్ను అభినందించారు.

# ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారు

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

### సిపిఐ శతవసంతాల సందర్భంగా నగరంలో బైక్ ర్యాలీ

### పోచమ్మ మైదన్ సెంటర్ లో సిపిఐ బస్సు యాత్ర సభ

### మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులే

### చీలిపోయిన కమ్యూనిస్టులు ఏకం కావాలని పిలుపు

వరంగల్ సిటి నవంబర్19 ప్రభాతవార్త

దేశంలో రానున్న రోజులలో మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. సీపీఐ శతవసంతాల సందర్భంగా జోడేఘాట్ నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు యాత్ర బుధవారం వరంగల్ జిల్లాలోకి ప్రవేశించింది. ఈ బస్సు యాత్ర బృందం గా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, రాష్ట్ర సమితి సభ్యులు మారపాక అనిల్, మణికంఠ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ వారి బృందం పాల్గొన్నారు. ములుగు రోడ్ నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషామియా అధ్యక్షతన పోచమ్మ మైదాన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




ఇటీవల దేశంలో అనేక రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందని అన్నారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని అన్నారు. భారత దేశంలో మావోయిస్టులు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం అన్న తమ పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని అన్నారు. దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగి పోతున్నాయని, రూపాయి పతనంతో మరింత ఆర్థిక మాంద్యం ఏర్పడిందని అన్నారు. ఈ క్రమంలో ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని, దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి అక్క పెల్లి రమేష్ బుస్స రవీందర్ సంఘీ ఏలేందర్ తోట చంద్రకళ కందిక చెన్నకేశవులు వీరగోని శంకరయ్య జిల్లా సమితి సభ్యులు ఓర్సు రాజు ల్యాదెళ్ల శరత్ ఎండి అక్బర్ పాషా సుంకరి భవాని యాకాంబ్ర చారి తాళ్లపల్లి రాహేలా తాళ్లపల్లి జాన్ పాల్ జన్ను రవి పరికరాల రమేష్ సుధీర్ చిట్యాల సువర్ణ ఇనుగాల శ్వేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రంగోళి పోటీలు

**జనగామ కల్చరల్, నవంబరు 19 ప్రభాతవార్త :**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జనగామ



జిల్లాకేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికలు, మహిళలకు పుల్లయ్య కళానిలయం కార్యదర్శి మసురం రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రంగోళిపోటీలు నిర్వహించారు. గ్రంథాలయంలో నిర్వహించిన రంగోళి పోటీలకు వివిధ పాఠశాలలు, కళాశాలలనుంచి అనేకమంది విద్యార్థినులు ముగ్గుల పోటీలో పాల్గొని అందమైన ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్‌లు కృష్ణ, ధనలక్ష్మి, పుల్లయ్య కళానిలయం వ్యవస్థాపకులు మసురం రాజేంద్రప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవాలయంలో కార్తీకమాసం ప్రత్యేకపూజలు

**జనగామ టౌన్, నవంబరు 19 ప్రభాతవార్త :**

కార్తీకమాసం మహిమాన్విత మాసం సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో



శివపార్వతులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అయ్యగారు గంగు సాంబమూర్తిశర్మ ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించగా, అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమం ముగిసిన వెంటనే శివపార్వతుల



నామస్మరణతో దేవాలయ ప్రాంగణం భక్తి పర్వదినంలా మారిపోయింది. పూజా కార్యక్రమంలో ఉమా, రమా, హైమా, రాణి, పద్మ, ప్రమీల, సరిత, విజయ, వాణి, నాగమణి, ప్రకాష్, రమేష్, ప్రభాకర్, రాజు, చుంచు శ్రీకాంత్, శీను తదితర భక్తులు పాల్గొన్నారు.

## సహాయ వంటమనిషి ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

**బచ్చన్నపేట, నవంబరు 19 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్, ఆదర్శ పాఠశాల హాస్టల్ సంయుక్తంగా హాస్టల్లో సహాయక వంట మనిషి ఉద్యోగానికి ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని అర్హులనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ గీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంయుక్త హాస్టల్‌లో సహాయక వంటమనిషి ఉద్యోగం ఖాళీగా ఉన్నందున దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టుకు విద్యార్హత ఏడవ తరగతి పాస్ అయ్యి ఉండాలని, వారికి కనీస వేతనం నెలకు రూ.6500గా చెల్లించడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీవరకు అర్హత ఉన్నవాళ్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9866379272 సంప్రదింపులు చేయగలరని ప్రకటన ద్వారా కోరారు.

## ఆవును చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### - బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకటేశ్వర్లు

**చిల్పూర్, నవంబరు 19 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో శివరాత్రి వెంకటేష్‌కు చెందిన ఆవును ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు అతి క్రూరంగా చంపి కన్ను, కొమ్ము ఎత్తుకెళ్లిన సంఘటనపట్ల బుధవారం సంఘటన స్థలాన్ని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు శివరాత్రి వెంకటేశ్‌ను కలిసారు. ఈసందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటేశ్ మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో, మండలంలో ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు, కోళ్ల అపరహరణకు గురవుతున్నాయని, ఇండ్లలో దొంగతనాలు కూడా పెరుగుతున్నాయని పోలీసులు పటిష్టమైన భద్రతచర్యలు చేపట్టి గ్రామాలలో నిరంతరం గస్తీ నిర్వహించాలని, ఆవును చంపడం పైశాచిక ఆనందంకోసం చేసిందా లేక క్షుద్రపూజలకోసం చేశారా అనేకోణంలో దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి వారిని చట్టరిత్యా కఠినంగా శిక్షించాలని పోలీసులకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జక్కుల లింగయ్య యాదవ్, మండలనాయకులు పోలబోయిన జోగులు, బైరిశ్యామ్, బండి సాయి, నరాల నర్సయ్య, బాషబోయిన కిష్టయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మకు ఘన నివాళులు

**నర్మెట, నవంబరు 19 ప్రభాతవార్త :**

ఇందిరా గాంధీకి నర్మెట మండలపార్టీ శ్రేణులు బుధవారం ఘన నివాళులు అర్పించారు. ఆమె జయంతిని పురస్కరించుకొని పార్టీ



కార్యాలయంలో ఫోటోకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు ఫరీదుల యాదయ్య, భూక్య జయరాం, ప్రజ్ఞాపూర్ శ్రీనివాస్, బండి అశోక్, పండ్ల బాలనర్సు, చెవుల పరశురాములు, కన్నెబోయిన రామకృష్ణ, గోపగోని శ్రీధర్, వలబోజు శ్రీనివాస్, గొట్టి రాజశేఖర్, బుర్ర నరేష్, జడల రమేష్, భూపతిరెడ్డి శివరాత్రి మహేష్, శ్రీను కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

– బడుగుల పెన్నిధి ఇందిర..:

బలహీనవర్గాల జీవితాల్లో వెలుతురు నింపిన ఆశాజ్యోతి ఇందిరాగాంధీని పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పిన్నింటి కావ్య శ్రీరెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నర్మెట మండలకేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఆమె విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం బాలికలతో కలిసి కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ వంగాల కళ్యాణి, జిల్లా అధ్యక్షురాలు బోడికే ఇందిరా, మండలశాఖ అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, నాయకులు తీగుళ్ల ఆండాలు, జంగిటి శిల్పారాణి, ప్రజ్ఞాపూర్ లావణ్య, వార్డెన్ రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరకు ఘన నివాళులు

**తరిగొప్పుల, నవంబరు 19 ప్రభాతవార్త :**

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని తరిగొప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, గ్రామ అధ్యక్షుడు పండుగ కనకయ్య ఆధ్వర్యంలో బుధవారం కేక్‌కోసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిర ఆశయాలతో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఆదిశగా ముందుకు వెళ్తుందన్నారు. ఇదే ఆమెకు ఘనమైన నివాళి అని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**జనగామ వార్త**

## పార్టీనాయకుడిని పరామర్శించిన కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి

**బచ్చన్నపేట, నవంబరు 19 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కాంగ్రెస్‌పార్టీ నాయకుడు జిల్లెల దయాకర్ రెడ్డీ



మామ పరమపదించగా వారి కుటుంబాన్ని కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. వీరివెంట మండల ఇంచార్జ్ హరిబాబు గౌడ్, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి మొహమ్మద్ మసూద్, బచ్చన్నపేట మండలప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, సిదులగుట్ట చైర్మన్ అందాల మల్లారెడ్డి, ఇజ్జగిరి రాములు, శ్రీధర్ రెడ్డి, నరేష్, ప్రకాష్, గిద్దల రమేష్, మోహన్, చెరుకూరి శీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరగాంధీ జయంతివేడుకలు

**బచ్చన్నపేట, నవంబరు 19 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ హరిబాబు గౌడ్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు జరిపారు వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ భారత దేశం లో పేద బడుగు బలహీన మైనారిటీ వర్గాల అభివృద్ధికి చేశారు భూమి లేని పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మదే మరియు బ్యాంకులను జాతీయం చేసి ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించిందని అన్నారు ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య సిద్దులగుట్ట చైర్మన్ మల్లారెడ్డి ఇజ్జగిరి రాములు ఎల్లారెడ్డి రామకృష్ణ నీల రమేష్ నిమ్మ



కరుణాకర్ రెడ్డి యాకూబ్ పాషా రమేష్ రెడ్డి బొమ్మెన రాజయ్య అల్వాల రమేష్ చెరుకూరి శ్రీనివాస్ గిద్దల రమేష్ బొమ్మెన రాజయ్య, శివ రాములు లక్ష్మయ్య అంబాల ఆగయ్య జంగిలి సామి నిమ్మ కరుణాకర్ రెడ్డి వేణు వందన, గుర్రం బాలరాజ్, జంగిడి సిద్ధులు దతరపు నరేష్, ప్రకాష్, సిద్ధిరములు, శ్రీధర్ రెడ్డీ, సోషల్ మీడియా కనకరాజ్ యూత్ కాంగ్రెస్ నాగరాజు మోహన్

## ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కొమ్మూరి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఘన విజయాన్ని సాధించిన ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ని బుధవారం జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి యూసుఫ్‌గూడాలోని ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు



తెలియచేశారు. ఈ సందర్భంగా విజయం అంటే కేవలం ఓటు కాదని, ప్రజల హృదయంలో వేసిన ముద్ర అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు చూపిన విశ్వాసం, తెలంగాణలో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనం అయ్యిందన్నారు.

# రబీలో జీరో టిల్లేజి పద్ధతిలో మొక్కజొన్న సాగు చేయాలి

**-వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్**

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ పూర్తయి మరికొద్ది రోజుల్లో రబీసీజన్ ప్రారంభం కానందున రైతులు జీరో టిల్లేజి పద్ధతిలో మొక్కజొన్న సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని వ్యవసాయ విస్తరణ అధికారి మెండు అశోక్ తెలిపారు. ఈ పద్ధతిని అనుసరించడం వల్ల ఖర్చు తక్కువ, నీరు తక్కువ కలుపు ఇతర పనులు చేయడానికి సులువుగా ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు ఈ పద్ధతిని అనుసరించి మొక్కజొన్న సాగు చేసుకుంటే మంచిదన్నారు.

**-నేలతయారి...:** వరికోత అనంతరం దుక్కిదున్నకుండానే నేలను తేమగా ఉన్నప్పుడు ఈ పద్ధతిలో సాగు చేయవచ్చునని దీని వల్ల దుక్కి దున్నడం అవసరం లేకుండా ఖర్చు తగ్గుతుందన్నారు.



**-విత్తనాలు...:** వరుస విత్తనాలు వేయడానికి లైన్ల పద్ధతిలో తాల్లు కట్టి కర్రలతో రంధ్రాలు చేసుకుంటూ విత్తనాలు వేయాలని ఈ విత్తనాలు వేసేటప్పుడు మొక్కకు, మొక్కకు మధ్య సమాన దూరం ఉండేలా చూసుకోవాలన్నారు. విత్తనాలు వేయడానికి సుమారు నాలుగు నుంచి ఐదు సె.మీల దూరం ఉండేలా చూసుకోవాలన్నారు.

**-కలుపు నివారణ....:** పంట మొలకెత్తిన తర్వాత కలుపు మొక్కలు పెరగకుండా ఉండటానికి పారాక్వ్యాట్ 5మి.లి మందును లీటర్ నీటిలో కలుపాలని, అట్రాజిన్ 4, 5 గ్రాముల మందును లీటర్ నీటిలో కలుపాలని అదేవిధంగా పెండిమిథాలిన్ ఐదు నుంచి ఆరు గ్రాముల లీటర్ నీటిని కలిపి పిచికారి చేస్తే కలుపును నివారించవచ్చునన్నారు.

**-నీటి యాజమాన్యం....:** నేలలోని తేమతో పాటు మొలకెత్తడం వల్ల మొదటి నీటి అవసరం ఉండదన్నారు. పంట పెరిగే దశలో 2 మూడు తడులు నీరు ఇస్తే సరిపోతుందన్నారు. అదేవిధంగా కొన్ని కంపెనీలు రైతుల నుండి విత్తన మొక్కజొన్నను అధిక ధరలకు కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నాయని అన్నారు. జీరో టిల్లేజి పద్ధతిలో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువగా ఉన్నందున రైతులు ఈ పద్ధతిని పాటించాలని కోరారు.

# నర్సంపేట వార్త

## పుస్తకాలు సంపూర్ణ వికాసానికి మార్గదర్శకాలు

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త



ఒక వ్యక్తి సంపూర్ణ వికాసానికి పుస్తకాలే మార్గదర్శకాలను ఇస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అన్నారు. బుదవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ఆరంభిస్తూ పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కెవి చలపతిరావు, సీనియర్ ఫ్యాకల్టీ పి వాసుదేవరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తకాలు అన్నం పెడతాయాని పుస్తకాల ద్వారా మాత్రమే పూర్తి జ్ఞానం సంపాదించగలుగుతామని, ఎంత సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినా, ఎన్ని కొత్త కొత్త పరికరాలు వచ్చిన పుస్తకాలకు సాటిరావని ప్రాచీన కాలం నుంచి నేటి తరం వరకు పుస్తకాలకున్న ప్రాధాన్యత ఎవరు తగ్గించలేదని, విద్యార్థులు కూడా గ్రంధాలయాలు సందర్శించడం గ్రంథాలలో ఉన్న జ్ఞానాన్ని తమ భవిష్యత్తు కొరకు సోపానాలుగా మలుచుకోవాలని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కళాశాలలో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేసామని విద్యార్థులు ఉపయోగించుకుని ప్రపంచంలో ఉన్న నలుమూలల జ్ఞానాన్ని పొంది ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ముఖ్య అతిథి కే వి చలపతిరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పుస్తకాల పఠనం అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత స్థానానికి ఎదగలుగుతారని గ్రంథాలయాలలో ఉన్న పుస్తకాలను చదివే ఉన్నత స్థానానికి పొందగలుగుతారని తెలియజేశారు. కళాశాల లైబ్రేరియన్ ఆర్. గణేష్, ఎ లావణ్య పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయగా అధ్యాపకులు విద్యార్థులు పుస్తకాల ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నషా ముక్త యువ వికసిత భారత్ 2కే రన్

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దల్ నర్సంపేట ఆధ్వర్యంలో ఖినషా ముక్త యువ వికసిత భారత్ అభియాన్ఖి 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, యువకులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. పాకాల రోడ్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు జాతీయ జెండాలను, మత్తు నిర్మూలన అవగాహన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ధూమపానం, మద్యపానం, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన చేద్దామంటూ సమాజంలో చైతన్యం తీసుకువచ్చే విధంగా నినాదాలు చేసారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా తమని, తమ కుటుంబాలని, మిత్రులను, బంధువులను, సమాజాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేసారు.



బజరంగ్ దల్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన దేశ అస్థిత్వానికి, అభివృద్ధికి యువతే మూలమని, వారే భవిష్యత్తులో దేశాన్ని సమాజాన్ని నడిపించేవారిని, మన దేశాన్ని అణిచివేయాలని విదేశీ సంస్థలు కుట్రపూరితంగా అనేక రూపాల్లో మత్తు పదార్థాలను విచ్చలవిడిగా విక్రయిస్తూ యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తున్నాయని, తద్వారా వారి జీవితాన్ని, దేశ భవిష్యత్తును నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ఈ కుట్రలను సమర్ధవంతంగా ఎదుర్కొని నషాముక్త భారత్ ని సాధిద్దామని అన్నారు. అందులో భాగంగా నేడు నషాముక్త యువ వికసిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి మాట్లాడుతూ ప్రతీ కళాశాలలు, విద్యాలయాల్లో నషాముక్త భారత్ కార్యక్రమాలు చేపట్టి యువతలో డ్రగ్స్, మత్తుపదార్థాల అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం మత్తుపదార్థాల నిషేధం, అక్రమ విక్రయాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట అధ్యక్షుడు చోల్లేటి జగదీశ్వర్ , సహ కార్యదర్శి నరేందర్, కోశాధికారి సుదర్శన్, గో రక్ష ప్రముఖ్ నాగార్జున, బజరంగ్ దళ్ కన్వీనర్ చరణ్, శోభన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**-గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని నిర్మూళించిన మహోన్నతురాలు**

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్**

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

గరీబీ హఠావో నినాదంతో పేదరికారాన్ని నిర్మూలించిన ఉక్కుమహిళా మొట్ట మొదటి భారత మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ అని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అన్నారు. భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని బుదవారం నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ ప్రజల కోసం దేశ అభివృద్ధి కోసం, ఇందిరమ్మ చేసిన త్యాగాలు భారతీయ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి, కష్టకాలాల్లో వారు చూపిన ధైర్యం సంకల్పం నిర్ణయ సామర్థం ఈతరం మాత్రమే కాదు, రాబోయే తరాలకు కూడా



నిలుస్తాయని అన్నారు. సమానత్వం స్వయం సమృద్ధి, శక్తివంతమైన భారత్ కోసం అహర్నిశలు కృషి చేసిన దివంగత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారికి మా ఘన అర్పిస్తున్నామని, ఇందిరమ్మ ఆశయాల సాధన కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవండ్ల రాంబాబు, నర్సంపేట పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఇస్లావత్ పద్మా బాయ్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నూనె పద్మ, నర్సంపేట పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిలు చిప్ప నాగ, గిరగాని రమేష్, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హసిన, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి దేశి లక్షీ ్మ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, నాడెం నాగేశ్వర్లు, పేరం బాబు రావు, గండి గిరి, రామగోని సుధాకర్, 1వ వార్డు అధ్యక్షులు లాక్కార్స్ రమేష్, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, గోపు మహేందర్ రెడ్డి, కిసరి వెంకటేశ్వర్లు, నాగేల్లి సారంగం, వేల్పుల కృష్ణ, మేరుగు కిరణ్, కొర్ర రాహుల్, దేశి సాయిపటేల్, భూక్యా గణేష్, వాజిత్, తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....:** స్వర్గీయ దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుదవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి పలువురికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీణ వర్గాల కోసం నిరంతరం శ్రమించారన్నారు. పేదల ప్రజలకు భూములను పంచి అండగా నిలిచిందన్నారు. నిరుపేదల కోసం తిండిలేని సమయంలో ధాన్యాలు ఎగుమతి చేసి ప్రజలకు అందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచారన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, మాజీ ఎంపిపి బూరుగు రవీందర్, నాయకులు ఒలిగె నర్సింగరావు, రామారావు, జంగిలి రవి, అమ్మ రోహిత్, జంగిలి నగేష్, ద్యాగం శివాజీ, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, లోనె శ్రీనివాస్, కొలిపాక బుచ్చయ్య, కొత్తకొండ రవివర్మ, కొలగాని రవి, అజ్మీర తిరుపతి, వెంకటరెడ్డ, బండారి ప్రకాష్, కొలుగూరి సుమన్, గుండెకారి సునిల్, దారావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకతతో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు

**గండ్ర సత్యనారాయణ రావు**

**408 మంది లబ్ధిదారులకు**

**పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే**

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త

అర్హులైన నిరుపేదలకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల గదుల ఇళ్లను ఇవ్వడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో భాస్కరగడ్డ వద్ద నిర్మించిన 416 రెండుపడకల ఇళ్లకు 409 లబ్ధిదారుల ఎంపికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి డ్రా నిర్వహించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కేటాయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఇళ్లు



అందించాలనే దృఢ సంకల్పంతో అర్హులైన లబ్ధిదారుకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను ఎంపిక చేయడం జరిగిందనలని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒత్తిడులకు లొంగకుండా ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడకల ఇళ్లను అందించడంజరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణాలు మొదలెట్టి మధ్యలో వదిలేసిన 1800 ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ప్రత్యేక అనుమతి తో సుమారు రూ.170 కోట్ల రూపాయల నిధులతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి స్థాయిలో నిర్మించి అందచేస్తామన్నారు. ఇంకా నిధులు అవసరమైతే డియంఎఫ్టి నిధుల ద్వారా పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. 408 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో 390 మందికి కేటాయిం చామని, 13 మంది గైర్హాజరయ్యారని, ఇద్దరిని అనర్హులుగా గుర్తించామని, ముగ్గురు మరణించారని తెలిపారు. ఇళ్ల నిర్మాణం జరిగి సంవత్సరాలు గడుస్తున్నందున అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సరఫరా, ఇతరత్రా పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రాచీన యోగ దినచర్యపై అవగాహన

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త




భూపాలపల్లి ఏరియా జి వి టి సి కార్యాలయం లో ఖిమిషన్ హెల్తీ సింగరేణిఖి లో భాగంగా ఖిప్రాచీన యోగ దినచర్యఖి అనే అంశం పై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు... మాట్లాడుతూ ప్రాచీన కాలం లో ప్రజల రోజువారీ దినచర్య లో భాగంగానే యోగ ఆసనాలు మరియు వ్యాయామాలు ఇమిడి ఉండేవని అందువల్ల పూర్వ కాలంలో ప్రజల ఆయుర్దాయం ఎక్కువగా ఉండేదని తెలిపారు. మిషన్ హెల్తీ సింగరేణి సాధనే లక్ష్యం గా సంస్థ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఉద్యోగులు యోగా పట్ల అవగాహన పెంచుకొని దినచర్య లో భాగం అయ్యేలా చూడడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. అనంతరం యోగా గురువు షణ్ముఖ శివ చంద్ర యోగా యొక్క ప్రాముఖ్యత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వి టి సి మేనేజర్ పాటక్ , గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, అన్ని గనుల అధికారులు, వీటీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్పి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంను అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగారవి పటేల్ మాట్లాడుతూ గతంలో తీన్మార్ మల్లన్న చెప్పినట్టుగానే నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి క్యాబినెట్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ తరఫున 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పడం జరిగింది. మా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న మొదటి నుండి బీసీలను కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలు మోసం చేస్తున్నాయని చెబుతున్నాడు ఇప్పుడు అదే జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు జరగబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాలకు అన్ని పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంతో మాట్లాడి షెడ్యూల్ 9 లో చేర్చడం కోసం కృషి చేయాలి దానికి మద్దతుగా అన్ని పార్టీలు కూడా ద్వంద వైఖరి వీడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి. బీసీలకు జరుగుతున్న అన్యాయం విద్య ఉద్యోగ వ్యాపార అన్ని రంగాలలో దామాషా ప్రకారం దక్కవలసిన వాటి కోసం పుట్టిన పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేము మా కార్యాచరణ మా చిత్తశుద్ధి తో పనిచేస్తున్నాను ప్రజలు అందరు కూడా గమనించి ఈ రెడ్డి వెలమల పార్టీలను బొందపెట్టవలసి నటువంటి అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్ గండు కరుణాకర్ తీన్మార్ జై అశోక్ శ్రీకాంత్ కిరణ్ పాల్గొన్నారు.

## బ్యాక్ లాగ్ ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలి

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలను గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నారు. వాటి కాల పరిమితి ఒక సంవత్సరం మాత్రమే కాని రిన్యూవల్ పేరుతో వాటిని యధావిధిగా ప్రభుత్వం కొనసాగిస్తున్నారని. దీనితో ఏజెన్సీ ప్రాంతం లోని ఆదివాసీ యువత ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో దాదాపు 3431 వివిధ ఉద్యోగాలు కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు అని, ఇందులో 1600 రెగ్యులర్ ఉద్యోగాలు, వీటిలో అత్యధికంగా 1317 ఉపాధ్యాయ పోస్టులు ఉన్న రెగ్యులర్ గా నింపకుండా ప్రభుత్వం మోసం చేస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉండి సాంక్షన్ కానీ వాటిని వెంటనే సాంక్షన్ చేసి అన్నిటినీ రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి అని. అలాగే నాలుగేళ్లుగా ట్రై కార్ రుణాలు అందక ఆదివాసీ యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, వెంటనే ట్రైకర్ రుణాలు మంజూరు చేయాలని, ఆదివాసీ యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే పథకం అమలు కావడం లేదాంటే , యువత పట్ల ప్రభుత్వాలకు ఏమి బాధ్యత వున్నట్టు అని ప్రశ్నిచారు. యువత పట్ల ప్రభుత్వం నిరక్ష్యం వీడలన్నారు, వెంటనే ఈ డిమాండ్స్ ని నెరవేర్చక పోతే పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకుంటామన్నారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు అసోదుల కుమార్,ఆదివాసీ విద్యార్థి నాయకులు మడకం నిర్మా, వారితోపాటు వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ నాయకులు ఆత్కూరి శ్రీకాంత్ కుమార్ రాజ్ కుమార్ బొడ్డు స్మరణ ఆత్కూరి శ్రీధర్ ఉన్నారు

## భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు కోసం తహసిల్దార్ కు వినతి పత్రం

చిట్యాల, నవంబర్ 19 ప్రభాతవార్త :

మండలంలోని కైలాపూర్ కు చెందిన స్నేహ పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ కు వినతి పత్రం అందజేశారు. పరపతి



పొదుపు సంఘం భవన నిర్మాణానికి గ్రామ పరిధిలో ప్రభుత్వ స్థలమును కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వానికి నివేదిస్తామని తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు ఆవుల భాగ్యలక్ష్మి ్మ, ప్రధానకార్యదర్శి చింతల శ్రావణి, కోశాధికారి మేకల పద్మ లు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త

ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక భూపాలపల్లి బ్రాంచి కార్యాలయంలో ఉక్కుమహిళా , భారత రత్న శ్రీమతి ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఇందిరా గాంధీ నాయకత్వం, ధైర్యం, దూరదృష్టి, దేశ అభివృద్ధిపైన చూపిన అపూర్వ సేవలను స్మరించుకుంటూ ఆమెను భారత రాజకీయాల్లో అజరామరమైన శక్తివంతమైన నాయకురాలిగా పేర్కొన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు ఇవాళ కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవాన్ ,గిశిదిది సభ్యులు చల్లూరి మధు, ముంజల రవీంద్రర్ , డిప్యూటీ జనరల్ సెక్రటరీ రత్నం సమ్మి సమ్మిరెడ్డి, భూపాలపల్లి ఏరియా స్ట్రక్చర్ కమిటీ నాయకులు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కె. సంతోష్, మండల శ్రీనివాస్ , బర్ల నారాయణ, కుసుమ సుధాకర్, కార్యాలయ ఇంచార్జ్ కంకణాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



## బయ్యారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ

**-వ్యవసాయ అధికారి రాజు**

బయ్యారం, నవంబర్19, ప్రభాతవార్త:



బయ్యారం సొసైటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి కే.రాజు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. రైతులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. తేమశాతం యంత్రం సహాయంతో పరీక్షించి పంట నాణ్యతను అంచనా వేశారు. కొనుగోలు కేంద్రంలో తేమశాతం ప్రమాణాలు సరిగ్గా పాటించబడుతున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పంట తేమశాతం, నాణ్యతా ప్రమాణాలపై సిబ్బంది స్పష్టమైన అవగాహనతో పనిచేయాలని, రైతులకు తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన మొక్కజొన్న ఆన్‌లైన్ వివరాల నమోదు ప్రక్రియను ఏవో పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఫయాజ్, సెంటర్ ఇంచార్జ్ సతీష్, ట్యాబ్ ఆపరేటర్ గణేష్, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్19, ప్రభాతవార్త:



దివంగత భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను బుధవారం టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ మాట్లాడుతూ 1966 నుండి 77వరకు వరుసగా మూడుసార్లు ప్రధాని పదవిని చేపట్టిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని కొనియాడారు. గరిబీ హఠావో నినాదంతో దేశంలో పేదరికాన్ని పారదోలడంలో విశేష కృషిచేశారన్నారు. 14బ్యాంకులను జాతీయం చేసి బ్యాంకింగ్ వ్యవస్థను గ్రామస్థాయికి తీసుకొచ్చారన్నారు. దేశాభివృద్ధి కోసం అనేక ప్రణాళికలు రచించి దేశం కోసం తన ప్రాణాన్ని సైతం త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నీరుటి లక్ష్మీనారాయణ, పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, ఎం.డి హరుణ్, రవినాయక్, శంకర్‌నాయక్, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, హరినాయక్, శ్రీను, పోతురాజు రాజు, నారాయణ, శంతన్ రామరాజు, వీరన్న, రాజు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై దృష్టిసారించాలి

మహబూబాబాద్ టౌన్, నవంబర్19, ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ టి.రాజాజేందర్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. అదేవిధంగా ప్రతిరోజు డోర్ టూ డోర్ తడి, పొడి చెత్తసేకరణ చేపట్టాలని, వార్డుల్లో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో శానిటరి ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు


గార్ల, నవంబర్19, ప్రభాతవార్త:



దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ దేశంలో అనేక రకాల సంస్కరణలు తీసుకొచ్చి పేదరిక నిర్మూలనకు కృషిచేశారని కొనియాడారు. దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, ఝాన్సీ భాయ్, రామ్‌సింగ్, అశోక్, కట్ల శ్రీనివాస్, సుందర్, శ్రీనివాస్, రాజీవ్‌నాయుడు, కుమార్‌గౌడ్, వెంకయ్య, నాగేశ్వరరావు, నాగేష్, సురేష్, లెనిన్, కిషన్, మాన్సింగ్, రమేష్, పాషా, సుందర్‌నాయక్, రావోజీ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయ రోడ్డులో ఇందిరాగాంధీ విగ్రహానికి జాతీయ స్త్రీశక్తి అవార్డు గ్రహీత శంషాద్‌బేగం, మాజీ ఎంపిపి వెంకట్‌లాల్ పూలమాల వేసి నివాళులు అర్పించి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గరిబి హఠావో నినాదంతో పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపిన వీరవనిత ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పళ్ళ నర్సయ్య, తోడేటి శ్రీను, రాము, శ్రీనివాస్, పృథ్విరాజ్, సర్వేశ్‌నాయక్, భద్రునాయక్, మోహన్‌నాయక్, రామకృష్ణ, ఉప్పలయ్య, కృష్ణ, శంకర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రామలింగేశ్వర స్వామికి అన్నపూజ

గార్ల, నవంబర్19, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని భవాని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ భక్తులచే స్వామివారికి అన్నపూజ నిర్వహించారు. కార్తీకమాసోత్సవంలో భాగంగా చివరి రోజు బుధవారం అర్చకులు ఆలయ ఆవరణలోని కోనేటి గంగాజలంతో వేదమంత్రాల సాక్షిగా అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు కుంకుమలు, గంధం, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ కార్తీకమాసంలో శివపూజలో అన్న లింగార్చనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఆవుపాల పెరుగుతో కలిపిన అన్నం శివలింగానికి అద్ది శివుని ఆకారం, శివలింగాలు, నంది ఆకారాలను తయారుచేసి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. సాయంత్రం అమ్మవారికి మహిళా భక్తులతో ఒడిబియ్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేం

**-సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి**

బయ్యారం, నవంబర్19, ప్రభాతవార్త:



భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి బుధవారం ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా దేశంలో అనేక మార్పులు తెచ్చి అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. ఆమె తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లే నేడు ప్రపంచస్థాయిలో భారతదేశం అగ్రగామిగా నిలిచిందన్నారు. బ్యాంకుల జాతీయం, హరితవిప్లవం, గరిబీ హఠావో నినాదంతో ముందుకెళ్లిన నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. పేదరికాన్ని నిర్మూలించాలని నెహ్రూ ఆశయం మేరకు ఇందిరాగాంధీ 20సూత్రాల పథకం తీసుకొచ్చారన్నారు. ఆమె దేశానికి చేసిన సేవలు ఎన్నటికి మరవలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాసమల్ల నాగేశ్వరరావు, వీరారెడ్డి, వెంకటపతి, నాగరాజు, సుమన్, భాస్కర్‌రెడ్డి, బాబు, లింగయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గంధంపల్లిలో మాజీప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

బయ్యారం, నవంబర్19, ప్రభాతవార్త:



దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో కొత్తపేట, గంధంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఊరకుంట వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రవీణ్‌నాయక్ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంకోసం ప్రాణత్యాగం చేసిన వీరవనిత అని, సంక్షోభాలను, సవాళ్లను స్వీకరించి గెలిచిన ఉక్కుమహిళ ఇందిరాగాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశాభివృద్ధి, సమాజ ప్రగతి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కారుబోతుల రామ్మూర్తి, జూలకంటి సీతారామ రెడ్డి, చల్లా సురేష్, కోలిపాక రవి, శ్రీను, సంతోష్, సాయి, కృష్ణ, రామయ్య, రవి, చారి, విజయ్, సత్యం, వీరన్న, మురళి, రామదాసు, శ్రీను, సతీష్, దుర్గాప్రసాద్, నరేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## యునాని వైద్యశాలలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

బయ్యారం, నవంబర్19, ప్రభాతవార్త:



నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను బయ్యారం ప్రభుత్వ యునాని వైద్యశాలలో డాక్టర్ శంకర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందికి గ్రామంలోని యువకుల చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## పీవోడబ్ల్యూ జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్19, ప్రభాతవార్త:



ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం ఈ నెల 30న కొత్తగూడెంలో జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పివోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు శారు కవిత పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి కార్యాలయంలో సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మానవచరిత్ర నిర్మాణంలో స్త్రీ పాత్ర అమోఘమైందన్నారు. ప్రపంచంలో జరిగిన అనేక పోరాటాల్లో స్త్రీలు పురుషులతో సమానంగా పాల్గొన్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింస, అకృత్యాలకు వ్యతిరేకంగా పివోడబ్ల్యూ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుంజ వసంత, చంద అరుణ, గోనె భాగ్యలక్ష్మి, సుధారాణి, లక్ష్మి, సరిత, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## నెల్లికుదురు,తొర్రూరు సహకార సంఘాల పాలకవర్గాల కొనసాగింపుకు ఉత్తర్వ్యూలు..!

*నెల్లికుదురు,నవంబర్ 19, ప్రభాతవార్త*

తొర్రూరు డివిజన్‌లోని నెల్లికుదురు,తొర్రూరు సహకార సంఘాల పాలకవర్గాల బాద్యతలు కొనసాగింపుకు ప్రభుత్వ ఉత్తర్వ్యూలు..! జారీ అయినట్లుగా విశ్వసనీయ సమాచారం.వివరాల్లోకి వెళితే...తొర్రూరు డివిజ



న్‌లోని కేవలం నెల్లికుదురు,తొర్రూరు సహకార సంఘాల్లోని చైర్మెన్లు ,పాలకవర్గాలచే సమయంలో సహకారం సంఘాల్లో రుణాలు ఇచ్చినంత స్థాయిలో తిగిరి రుణాలను వసుల్లు చేయలేదనే నేపద్యంలో ప్రభుత్వం పాలకవర్గాలను పక్కనపెట్టి అయా పిఏసిఎస్‌లకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే,ఈ క్రమంలో అయా పిఏసిఎస్ చైర్మెన్లు కోర్టును అశ్రయించిన నేపద్యంలో కోర్టు ఉత్తర్వ్యూల మేరకు తిగిరి నెల్లికుదురు,తొర్రూరు పిఏసిఎస్‌లకు ప్రత్యేక అధికారులను తొలగిస్తూ, చెర్మెన్లు పాలకవర్గాల కొనసాగింపుకు ఉత్తర్వ్యూల ప్రకారం పాలకమండలి బాద్యతలు కొనసాగించనున్నాయి.

## బయ్యారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*బయ్యారం,నవంబర్19,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలకేంద్రంలోని జగ్గుతండా, గంధంపల్లి సెంటర్‌లలో బుధవారం ధాన్యం కొనుగోలు



కేంద్రాన్ని ప్రారంభించినట్లు సొసైటి సీఈవో సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం నిర్ధేశించిన మద్ధతుధరతో పాటు బోనస్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ నరేందర్, ఏఈవో ఫయాజ్, సెంటర్ ఇంచార్జ్ సతీష్, గణేష్, రైతులు, హామాలీలు పాల్గొన్నారు.

## జగ్గుతండా ఎస్టీ హాస్టల్ తనిఖీ చేసిన ఎంపిడివో

*బయ్యారం,నవంబర్19,ప్రభాతవార్త:*

మండలకేంద్రంలోని జగ్గుతండా ఎస్టీ బాలుర వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు బుధవారం మండల ఎంపిడివో దీపిక ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల జాబితా తదితర వివరాలను వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో వార్డెన్ సురేష్, ఏఎన్ఎం, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## శ్రీరామలింగేశ్వరునికి అన్నపూజా కార్యక్రమం

*జనగామ టౌన్, నవంబరు 19 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని పాత బీటి బజారులోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివునికి అత్యంత ఇష్టమైన మాసం కార్తీక మాసంలో ప్రత్యేక



పూజా కార్యక్రమంతోపాటు అభిషేకాలు ఘనంగా నిర్వహించి స్వామి వారి కళ్యాణం, నందీశ్వర అభిషేకం, దీపోత్స వంతోపాటు లక్ష వత్తుల కార్యక్రమం ముగించుకొని బుధవారం స్వామివారికి “అన్న పూజా“ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ రామిని రాజేశ్వర్, ఉపాధ్యక్షులు మహంకాళి హరిశ్చంద గుప్తా, ప్రధాన కార్యదర్శి కోకల మల్లేశం, కోశాధికారి అయిత శ్రీనివాసులు, గౌరవ సభ్యులు టి. బాలాచారి, మారం శ్రీనివాస్, నాళ్ల మధు, పెద్ది శ్రీనివాస్, దారం సోమయ్య, వంగపల్లి చంద్రశేఖర్, దేవాలయ పూజారి శివరాజ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి వరంగల్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

*నవంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వలన రాష్ట్రవ్యాప్తంగా ఇబ్బందులు పడుతున్న నగర అపార్ట్మెంట్ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కల్పించిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ మహా నగరంలో పేద మధ్య తరగతి కుటుంబాలకు కలల సౌదమైన ఇంటిని ఎక్కువ శాతం అపార్ట్మెంట్ ల ద్వారా నిర్మించుకుంటూ ఉండే క్రమంలో గత ప్రభుత్వం తెచ్చిన కొన్ని అనాలోచిత నిర్ణయం వలన 25 రేట్లు పెనాల్టీలు పడటం వలన లక్షల్లో జరిమానా రావడంతో వరంగల్ మహానగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన



తొలినాళ్లలోనే అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు. ఈ క్రమంలో ఇటీవలే ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం 25 రేట్లు పెనాల్టీలు పడ్డ అంశంపై చర్చించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో లక్షల్లో పెనాల్టీలు ఉన్న అపార్ట్మెంట్ వాసులకు పెనాల్టీ నుంచి రుణ విముక్తి కలగడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మరియు వరంగల్ జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కాజిపేట్ చౌరస్తాలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

*నవంబర్ 19 కాజిపేట్ మండల్ (ప్రభాతవార్త)*

కాజీపేట చౌరస్తాలోని భారతదేశానికి తొలి మహిళా ప్రధానిగా, దేశానికి ఉక్కుమహిళగా పేరొందిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, కార్పొరేటర్, జక్కుల.రవీందర్ యాదవ్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరా గాంధీ సేవలను స్మరించుకుంటూ,ఇందిరా గాంధీ (19 నవంబర్ 1917,31 అక్టోబర్ 1984)భారత దేశ చరిత్రలో మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి.,1966 నుండి 1977 వరకు వరుసగా మూడు,పర్యాయాలు,1980లో,నాలుగోసారి ప్రధానిగా సేవలు.,భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె.నెహ్రూ మొదటి ప్రధానమంత్రి పదవీకాలంలో, ఆమె జీతం లేకుండా,ప్రధానమంత్రికి కార్యదర్శిగా సేవలుఅందించారు.ఆమె జ్ఞాపకార్థం, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు.భారతదేశానికి తొలి మహిళా ప్రధానిగా దేశాన్నినడిపించిన ,ఉక్కుమహిళ ఇందిరా గాంధీ కి జయంతి శుభాకాంక్షలు తెలిపి,ఆమె దేశం కోసం చేసిన విశేష సేవలను స్మరించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మెరుగురాజయ్య ,మాచర్ల.జయాకర్,47వ డివిజన్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## కుల దురహంకార హత్యలు రోజురోజు పెరిగిపోతున్నాయి

### కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్

*నరసింహుల పేట నవంబర్ 19 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజు రోజుకి పెరుగుతున్నాయని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్




ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాదీ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో రాజశేఖర్ అనే దళితున్ని హత్యను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తూ అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసుల నిరక్ష ్యం సర్కారు వైఫల్యం వల్ల రాజశేఖర్ కుల దురాహంకారంతో కొందరు వ్యక్తులు అత్యంత అమాన్యంగా ఒక దళితున్ని హత్య చేయడం జరిగిందని ఇప్పటికైనా కులాంతర వివాహల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చిర్ర సతీష్ గౌడ్ బానోత్ సర్వంన్ వెంకన్న నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

*నరసింహుల పేట నవంబర్ 19 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా కేవలం అభివృద్ధి తమ లక్ష ్యం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహా నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర సతీష్ గుండాల బిక్షం రేఖ అనిల్ బత్తుల రమేష్ దూరు రవి యాకయ్య ఉపేందర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు .



# ఏజెన్సీ భూములపై పూర్తి హక్కు ఆదివాసీలదే : తుడుం దెబ్బ

*కొత్తగూడ నవంబర్ 19 ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగం గుర్తించిన 5 వ షెడ్యూల్ భూభాగం లో పూర్తి హక్కు దారులు ఆదివాసీలే అని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకట రత్నం అన్నారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ జల్ జంగిల్ జమన్, మావ నాటే మావ రాజ్, ఆదివాసీ ప్రజల స్వేచ్ఛ స్వాత్రంతం.. కోసం ఎందరో ఆదివాసీలు పోరాటం చేసి అమరులు అయ్యారు. ఈ దేశానికి స్వాత్రంత్రత వచ్చి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చాక ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు కల్పిస్తూ భారత రాజ్యాంగం 5, 6 షెడ్యూళ్లను ఏర్పాటు చేసి ఆదివాసీల జీవన విధానానికి వారి భూబాగానికి ఎటువంటి ఇబ్బందులు కలగకూడదు అని షెడ్యూళ్లు ఏర్పాటు చేసినప్పటికి గిరిజనేతరులు విచ్చల విడిగా వలసలు వచ్చి ఏజెన్సీ ప్రాన్నతలో ఉన్న



ఆదివాసీలను వారి సాంస్కృతి సాంప్రదాయాలను వారి భూములను విచ్ఛినం చేస్తుంటే భారత ప్రభుత్వం ఆదివాసీ భూ బాగానికి రక్షణ గ మరిన్ని ఏజెన్సీ చట్టాలు 1/59, 1/70, ఎల్ టి ఆర్ భూ బాధలయ్నిపు నిషేధ చట్టం పేసా1996 చట్టం లు ఏర్పాటు చేసినప్పటికి ఏజెన్సీ చట్టాలు అమలులో ఉన్నపటికీ గిరిజనేతరులు రాజకీయ పార్టీల ముసుగులో ఏజెన్సీ చట్టాలను బేకరు చేసి స్థానిక గూడెం దొర పటేల్ ఆదివాసీ ప్రజలకు సమాచారం లేకుండా ఏజెన్సీ లో ఉన్న భూములను ఇష్టను రితిగా భూ విక్రయలు జరగడం భూమీ రేట్లు ఆకాశాన్ని అంటెల జరుగతున్న క్రమాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అని అన్నారు. కొత్తగూడ మరియు గంగారాం మండలాల ఏజెన్సీ ప్రాంతలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే గిరిజనేతరుల ఆగడాలకు అడ్డు లేకుండా పోతుందని ఇకనైనా అధికారులు మేల్కొని ఏజెన్సీ భూ అక్రమాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. ఉమ్మడి కొత్తగూడ మండల ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ లు అప్రమత్తం గ ఉండాలని తమ పూర్వికుల పోరాటం ఫలితం గానే భారత రాజ్యాంగం ఆదివాసీల కోసం ప్రత్యేకమైన చట్టాలు హక్కులు ఇవ్వడం జరిగిందని వాటిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసీ పై ఉందని అప్రమత్తంగ లేకుంటే భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు అవుతాయాని హెచ్చర్నిచ్చారు. ఐ టి డి ఏ పి ఓ ఏజెన్సీ ప్రాంతం పై దృష్టి పెట్టాలని ఆదివాసీ గూడ లలో ఉండే పేసా చట్టం గ్రామ కమిటీలు ఆదివాసీ ప్రజలకు అవగాహనా కల్పించాలని కోరారు. కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్, మల్లెల సారయ్య, తుడుం దెబ్బ నాయకులు ఇర్ప రవి, తుర్స కృష్ణ, అలెం లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి

*నవంబర్ 19 కాజిపేట్ మండల్ (ప్రభాతవార్త)*

డిజిల్ కాలనీ చౌరస్తాలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి, సీనియర్ కాంగ్రెస్, నాయకులు, పసునూరి. మనోహర్ ఆధ్వర్యంలోఘనంగా, నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికిప సునూరి. మనోహర్, గబ్బెట. ఎల్లేష్ పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పసునూరి మనోహర్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారత రాజకీయాల్లో ధైర్యానికి ప్రతీక. దేశ ప్రయోజనం కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకున్న నాయకురాలు. సాధారణ ప్రజల జీవితం మెరుగుపడాలి 20 సూత్రాల పథకాన్ని తీసుకువచ్చి బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడిపించారు. భూ సంస్కరణలు తీసుకువచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు భూములను పంచి ఇచ్చినారు. బ్యాంకులను జాతీయకరణ చేసి పేదలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేయడం జరిగినది. దృఢ సంకల్పంతో పనిచేసి ప్రధాని. ఈ దేశాన్ని ఒక దిశలో నడిపించడానికి అవసరమైన నిబద్ధత, స్పష్టత, క్రమశిక్షణ నాయకురాలు అన్నారు. ఈ రోజు కాజీపేట పట్టణ ప్రజల తరపున ఇందిరాగాంధీ కి ఘన నివాళులు అర్పిస్తు, ఇందిరా గాంధీ జన్మదిన సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధురాలు నశ్యామల, చేత కేక్ కట్ చేశారు. అనంతరం ఈకార్యక్రమంలో కాజీపేట పట్టణ 47వ డివిజన్ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాజీపేట మండల పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు, గబ్బెట. ఎల్లేష్, బాదావత్ రాము, కొమరవెల్లి శ్రీనివాస్, కేశ బోయిన రమేష్ కుమార్, ఎనగందుల మాలతి, గౌడెల్లి ప్రభాకర్, పొడిశెట్టి జార్జి, పొలిమేర గోపి, మాచర్ల శేఖర్, గాదే సామేలు, బొబ్బిలి రవీందర్, ఎస్ వెంకటేశ్వర్లు నేత, ఆర్ మల్లయ్య, జి మేగరాజు, నదునూరి శ్రీనివాస్, రాములు, దాసరి ఐలయ్య, సతీష్ కుమార్, నల్ల శ్యామల స్వతంస్రమరయోధురాలు, జవాజి నరేందర్, పి రాజు, మమ్మద్ షౌకత్, షేక్ బిలాన్, పి కార్తిక్ తదితరులు హాజరై ఇందిరా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




# రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులను పరిశీలించిన ఎంపీ,కావ్య, ఎమ్మెల్యే,నాగరాజు

*నవంబర్ 19 కాజిపేట్ మండల్ (ప్రభాతవార్త)*

కాజీపేట లోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ను ఎంపీ, కడియం. కావ్య, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్. నాగరాజు సందర్శించారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ యూనిట్లో జరుగుతున్న పనుల పురోగతి, మౌలిక వసతుల అభివృద్ధి, విభాగాల వారీగా జరుగుతున్న నిర్మాణ కార్యకలాపాలపై రైల్వే అధికారులతో ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాగరాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య, ఎమ్మెల్యే, నాగరాజు మాట్లాడుతూ, కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ 30 ఏళ్ల కల నెరవేరబోతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ఇది సాధ్యమైందని, ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. భూములు కోల్పోయిన వారికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. భూ బాధితులతో పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గతంలో ఇదే అంశంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి స్థానికుల ఉద్యోగాలు కల్పించే అంశంపై పార్లమెంట్ లో సైతం తన గళం వినిపిస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మార్చి నెలలో ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి ఏడాది 600 ల కోచ్ లను ఇక్కడ సిద్ధం చేస్తారని పేర్కొన్నారు. ఏక్కడ పనులు జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు ఎంపీ, సూచించారు. అనంతరం రైల్వే అధికారులు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నమూనా వివరాలను ఎంపీకి తెలియజేశారు. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులు ఎవరో అధైర్య పడొద్దు వారికి రైల్వే శాఖ ద్వారా వారి కుటుంబానికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎంపీ, కడియం. కావ్య నేను సాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీ. ఎం. ఇ, ఆనంద్, జి. జి. ఎంమ్, మురళీకృష్ణ, డి. జి. ఎంమ్, శర్మ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు



# గూడూరు వార్త




# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*గంగారం నవంబర్ 19, ప్రభాతవార్త*

గంగారం మండలంలోని కోమాట్లాగూడెం లో ఏర్పాటు చేసిన, జిసిసి, ఆధ్వర్యంలో ధాన్యం వారి, కొనుగోలు కేంద్రాన్ని, పీఏసీ ఏస్



ద్వారా మక్కజొన్నల కేంద్రాన్ని బుధవారం గంగారం తహసిల్దార్ బాలకిషన్, ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కు అమ్ముకోవలని, మొక్కజొన్నకు 2400, వరికి క్వింటాలుకు 2,369 మరియు గ్రేడ్తి వరి క్వింటాలుకు 2,389, తో పాటు వారి క్వీన్టల్ కు 500 బోనస్ పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, జిసిసి మేనేజర్, దేవ్, ఏఈఓ కిషోర్, సెంటర్ ఇన్చార్జ్ శ్రీను, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన కల్వల విద్యార్థులు....

*కేసముద్రం 19 నవంబర్ ప్రభాతవార్త....*

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల విద్యార్థులు నెట్ బాల్ రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల9న నెల్లికుదురు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి జిల్లా నెట్ బాల్ అండర్ 17 విభాగంలో ఎంపికలు జరిగిన సందర్భంగా. గుగులోతు నితీష్, బానోత్ అనిత, వీరు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. కాగా వీరు ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు నలగొండ జిల్లా అనుమల మండలంలోని టైం స్కూల్ జరిగే రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శి ఏకాంబరం, తీ సత్యనారాయణ, గి. సదానందం, జు. నాగేందర్, లీ. యకంబ్రం, శి. బిక్షపతి, రాజేంద్ర చారి, రీ. రాములు, లీ. శ్రీనివాస్, బాల్ షవరెడ్డి, లీదీ. జుబేర్ అలీ, రీ. పార్వతి, ( రాము, నాగరాజు, లింగయ్య, ఉదయ్, సునీల్, రాధా తదితరులు అభినందించారు.



# యువతే దేశానికి వెన్నెముక

## యువత రాజకీయాల్లో రాణించాలి

## దేశభవిష్యత్తు యువత చేతిలోనే ఉంది

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ సిటీ నవంబర్ 19 ప్రభాతవార్త



దేశభవిష్యత్తు యువత చేతిలోనే ఉందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. బుధవారం హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో వరంగల్ పార్లమెంట్ బీజేవైఎం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బీజేవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్, మాజీ శాసనసభ్యులు మార్తనేని ధర్మారావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే యువశక్తి కలిగిన దేశం మన భారతదేశం, యువత రాజకీయాల్లో రాణించడం సమాజానికి చాలా ముఖ్యమని అన్నారు. దేశ భవిష్యత్తును ప్రభావితం చేయగల యువత తమ అభిప్రాయాలను ఏర్పరచుకోవడం, విద్యార్థుల సమస్యలపై, నిరుద్యోగులకు బాసటగా, ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉండటం, చురుగ్గా రాజకీయ ప్రక్రియల్లో రానించగలరని అన్నారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ అడ్డగోలుగా హామీలు ఇచ్చిందని, ఆ హామీలను ప్రాక్టికల్‌గా అమలు చేసే పరిస్థితి లేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైఖరితో రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజకీయాల్లోకి రావాలని, ఎన్నికలప్పుడే కష్టపడితే రాజకీయాల్లో రాణించలేమని అన్నారు. ప్రజాప్రతినిధులకు హాలీడేస్ ఉండవని, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటేనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పిట్టల భరత్ మరియు బీజేవైఎం రాష్ట్ర, జిల్లా పథాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులు సమాజానికి మార్గదర్శకులు

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రపంచ చర్యలను నడిపించే వృద్ధులు మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు అనే థీమ్‌తో ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ..వృద్ధులు సమాజానికి మార్గదర్శకులని, అనుభవ సంపదకు ప్రతీకలని, వారి పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. వృద్ధుల శ్రేయస్సు, ఆరోగ్యం, భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రాలు వయోవృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగుల కొరకు భవనాలు మంజూరు చేస్తామని తెలిపారు. నేటి సమాజంలో సంతానం తల్లిదండ్రుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నదని అలాంటి చర్యలను రూపుమాపేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..వృద్ధుల హక్కుల పరిరక్షణకు జిల్లా స్థాయిలో ఆర్డిఓ అధ్యక్షతన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వృద్ధులు గౌరవంగా జీవించేలా జిల్లా పాలన యంత్రాంగం అన్ని విధాల అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వృద్ధులకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలు, అవసరమైన సేవలు, ఆరోగ్య పరీక్షలు, సహాయక పరికరాల పంపిణీ వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని తెలిపారు. అనంతరం వయోవృద్ధులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మహిళా, శిశు, వయో వృద్ధుల సంక్షేమ అధికారి మల్లేశ్వరి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామచంద్ర మూర్తి, రామచందర్, ఎన్జీవో శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాత వార్త:



బ్యాంకర్లు జిల్లా అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి జిల్లా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. జిల్లా లక్ష్యాలు, సాధించిన ప్రగతి, రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షి ంచారు. జిల్లాలో ఇప్పటివరకు క్రాఫ్ లోన్స్ 43.91 శాతం, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ 57.96 శాతం, స్వయం సహాయక సంఘాల రుణాలు 47.99 శాతం లక్ష్యాలను పీఎం స్వనిది 99.53 శాతం పూర్తి చేశారన్నారు. పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలన్నారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. కూరగాయలు పంటల (హార్టికల్చర్) విభాగం కు చెందిన రుణాలను త్వరగా రైతులకు అందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ, డీఆర్డీఓ మధుసూదన రాజు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ కె .యాదగిరి, నాబార్డు ఏజీఎం చైతన్య రవి, డిఏఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ జి.మరియాన్న, మెప్మా పీడీ విజయ, ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, యుబీఐ డీజీఎం కమలాకర్, డిసీసీబి బి.కృష్ణమోహన్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ షరీఫ్, వేణు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు అండగా జిల్లా యంత్రాంగం

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, నవంబరు 19 ప్రభాతవార్త :



వయోవృద్ధులకు సమస్యలు ఉంటే వారికి జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేటలోగల రుద్రమదేవి ఓల్డ్ హోమ్ సేవ సొసైటీలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొని మాట్లాడుతూ వయోవృద్ధులకు సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందన్నారు. వయోవృద్ధుల కొరకు ప్రతిష్టమైన సంక్షేమచట్టం ఉందని, తల్లిదండ్రులను సరిగా చూసుకోనివారిపై చట్టప్రకారం తగుచర్యలు తీసుకోవచ్చన్నారు. వయోవృద్ధులు సంక్షేమచట్టం ట్రిబ్యునల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని, అప్పీలేట్ ట్రిబ్యునల్ మా ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనాథవృద్ధులకోసం 75శాతం ప్రభుత్వఖర్చుతో జిల్లా సంక్షేమ కార్యాలయం ఆధ్వర్యంలో రుద్రమదేవి ఓల్డ్‌ఏజ్ హోమ్ సేవ సొసైటీ నిర్వహిస్తుందని, అతిత్వరలో జనగామలో వయోవృద్ధుల కొరకు డే కేర్ సెంటర్‌ను రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల భాగంగా నిర్వహించిన ఆటలపోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు, జిల్లా కమిటీ సభ్యులను సన్మానించారు. సమాజంలో వృద్ధులగౌరవం వారి శ్రేయస్సు, సమాజంలో వారిసమానత్వానికి కట్టుబడి ఉంటానని వయవృద్ధులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ ఉంటానని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.కోదండరాములు, డిఆర్‌డిఏ, జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ సతీష్, జిల్లాస్థాయి కమిటీ సభ్యులు కన్న పరశురాములు, హేమలత, క్యాథరిన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ వారు వెంకట మల్లారెడ్డి, రామస్వామి, రాజయ్య, బిక్షపతి, సీడీపీఓ, సత్యవతి, సరస్వతి, సూపర్‌వైజర్ స్వాతి, పూర్ణిమ, వసంత, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రాజు, వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు రాజేశ్వేరి, కోమలి, యాసిన్ సిబ్బంది, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది శారద, రేణుక, సంపత్‌కుమార్, సాదానందం వయోవృద్దులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ సారె గా ఇందిరమ్మ చీర..!

## - చీరల పంపిణీ పండుగవాతావరణంలో జరుపుకోవాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఆడబిడ్డల సారె గా ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం పంపిణీచేస్తున్న శుభసందర్భంగా చీరల పంపిణీకార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. బుధవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై సచివాలయం నుంచి బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ చీరల పంపిణీపట్ల గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో అధికారులు చేపట్టాల్సిన చర్యల గురించి వారికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులు, మహిళ సమాఖ్య వారితో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 11,237 స్వయం సహాయక సంఘాలలో 1,36,747 మంది సభ్యులు ఉన్నారని, 115143 మందికి ఇప్పటివరకు ఇందిరమ్మ చీరలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మండలస్థాయి, గ్రామస్థాయిలో ఒక కమిటీని ఏర్పాటుచేసి చీరల పంపిణి సజావుగా జరగాలన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమిస్తామన్నారు. ప్రతీ గ్రామంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను, ప్రతీగోదాంకి ఇంచార్జిలను ఏర్పాటు చేయాలని తెలిపారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్‌ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని, జిల్లా, మండల మహిళాసమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, బెన్‌షాలోమ్, ఏపిడి నూరోద్దీన్, డీపీఎంలు, ఏపీఎంలు, జిల్లా, మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను తిరిగి అప్పగింత

మహదేవపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన మామిడాల పోచాలు, పెద్దంపేట గ్రామానికి చెందిన బీసుల శ్రీనివాస్ అనే వ్యక్తుల యొక్క మొబైల్‌లను పోగొట్టుకున్నట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. దీంతో మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో బాధిలు దరఖాస్తు చేసుకోవడంతో సిఈఐఆర్ ఫోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోన్‌లను గుర్తించి వారికి అప్పగించినట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు.

## లారీ డ్రైవర్లు వేగ నియంత్రణను పాటించాలి

**-మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్**

**-మహదేవపూర్‌లో లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు**

మహదేవపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త



లారీ డ్రైవర్లు వేగ నియంత్రణను పాటించాలని మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. బుధవారం మహదేవపూర్ మండలకేంద్రంలో ఎస్సై పవన్‌కుమార్ లారీ డ్రైవర్‌లతో అవగాహన సదస్సును నిర్వహించి మాట్లాడారు. ట్రాఫిక్ రూల్స్, పాటించాలని, అతిక్రమించిన వారిపై చట్టపర చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అతి వేగంగా వాహనం నడపకుండా రోడ్డు ద్రతా నియమాలు పాటించాలని, అతిక్రమించిన వారిపై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## తాడిచర్లలో కాటమయ్య సేఫ్టీ కిట్స్ ట్రైనింగ్



మల్హార్‌రావు, నవంబర్ 19, ప్రభాతవార్త

గీత కార్మికులు ప్రమాదాల భారిన పడకుండా నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన కాటమయ్య సేఫ్టీ కిట్స్ ట్రైనింగ్ ను బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ట్రైనర్లు లబ్ధిదారులకు ట్రైనింగ్ ఇచ్చారు. కల్లు గీత కార్మికులను ప్రమాదాల బారిన పడకుండా కాపాడేందుకు కాటమయ్య రక్ష సెఫ్టీ కిట్లను ప్రభుత్వం తీసుకొచ్చి ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి కిష్టయ్య, ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ వెంకటరాజు, విమల, కోటేశ్వరరావు, జిల్లా ట్రైనర్లు మ్యాడగొని భూచయ్య గౌడ్, తోడేటి జితేందర్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, వెంగళి తిరుపతి గౌడ్, కట రవీందర్ గౌడ్, తాడిచెర్ల సొసైటీ ప్రెసిడెంట్ బొబ్బిలి రాజు గౌడ్, తాడిచెర్ల కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన ఎస్ బి ఏ కార్యాలయం ప్రారంభం

భూపాలపల్లి రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త:




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలకు మెరుగైన బీమా సేవలను అందించాలనే లక్ష్యంతో, టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతన ఎస్ బి ఏ బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాల టాటా ఏ ఐ ఏ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ తెలంగాణ రీజియన్ మేనేజర్ వేముల వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూభూపాలపల్లి జిల్లా ప్రజలకు ఆర్థిక భద్రత, రక్షణ కల్పించడంలో టాటా ఏఐఏ కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. మా అత్యాధునిక బీమా పథకాలు, అత్యుత్తమ సేవల ద్వారా జిల్లాలోని ప్రతి ఒక్క కుటుంబానికి భరోసా కల్పించడమే మా లక్ష్యంగా చేసుకొని జిల్లా కేంద్రంలో నూతన ఎస్ బి ఏ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యాలయం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, ఈ కార్యాలయం ద్వారా భూపాలపల్లి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సులభంగా బీమా పాలసీలు పొందేవిదంగా, పెట్టుబడి ప్రణాళికలు, క్లెయిమ్ సేవలు వంటి అన్ని రకాల టాటా సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన వరంగల్ బ్రాంచి మేనేజర్ జి శ్రీనివాస్, చీఫ్ బిజినెస్ అడ్వైజర్ కందకట్ల రాజు, సీనియర్ బిజినెస్ అడ్వైజర్ బిల్లా రాజి రెడ్డి, పినుమండ్ల రమేష్, పాత రాజేష్, సతీష్ కుమార్, క్యాతరాజు సాంభమూర్తి, మామిడాల హర్షవర్ధన్ రెడ్డి, కోలం శ్యామ్ సుందర్ రెడ్డి, సంపత్, పూర్ణ చందర్ రెడ్డి, మామిడి శ్రీకాంత్, తుమ్మేటి రాంరెడ్డి తో పాటు, ప్రముఖ ఏజెంట్లు, పాలసీదారులు, స్థానిక వ్యాపార ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూకల్ హైస్కూల్‌ను సందర్శించిన విద్యా అధికారులు

చిట్యాల, నవంబర్ 19 ప్రభాతవార్త :

మండలంలోని జూకల్ హై స్కూల్, ఎంపీపీ ఎస్ పాఠశాలలను ఉమ్మడి వరంగల్ జిల్లా డైట్ ప్రిన్సిపాల్ అబ్దుల్ హై, భూపాలపల్లి జిల్లా సీఎంఓ రమేష్ లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత – భద్రతా చర్యల అమలుపై విలువైన సూచనలు చేశారు. స్పెషల్ క్యాంపెనింగ్ 5.0 కార్యక్రమం లో భాగంగా వారు పాఠశాలలో నిర్వహిస్తున్న పరిశుభ్రత, పర్యావరణ పాఠశాలలోని సదుపాయాలు, విద్యార్థుల భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, శౌచాలయాలు, భద్రతా గదులు వంటి విభాగాలను పరిశీలించిన అధికారులు పాఠశాలలో చేపడుతున్న శుభ్రతా కార్యక్రమాలను చూసి అభినందించారు. విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన పాఠశాల వాతావరణం అందించడంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు ల కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల భద్రతా చర్యలను మరింత మెరుగుపరచాలని తెలిపారు విద్యార్థుల రాకపోకలు, చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధికారులు ఇచ్చిన సూచనలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.



## దేశ సమగ్రత కోసం పాటుపడిన మహిళ ఇందిరాగాంధీ

**చిట్యాల లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు.**

చిట్యాల, నవంబర్ 19 ప్రభాత వార్త :



మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ హాజరై మాట్లాడారు. దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన మహోన్నత మహిళా ఇందిరాగాంధీ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా బ్యాంకు సేవలను తీసుకొచ్చి జాతీయం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆమె పేరుతో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి , అమలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఆమె ఆశయాలను కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా నాయకులు చిలుకల రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, నాయకులు గుమ్మడి సత్యనారాయణ, ఆరెపల్లి మల్లయ్య, నరసింహా రాములు, ఆకుల రవీందర్, శనిగరపు మొగిలి, యూత్ నాయకులు అల్లంరాజు, ఏకు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



ఉపాధ్యాయులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ పింగిళి విజయపాల్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు సాంకేతిక రంగంలో విద్యాపరంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఖిఖిఎ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ఖిఖి అనే పాఠ్యాంశంపై జిల్లాలోని 12 మండలంలోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 250 మంది గణితం మరియు భౌతిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్లకు మూడు రోజులపాటు జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ భూపాలపల్లి పాఠశాలలో భౌతిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్ కు మరియు గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ గణపురం పాఠశాలలో గణిత శాస్త్ర స్కూల్ అసిస్టెంట్లకు సాంకేతిక విద్య పై శిక్షణ కార్యక్రమం మొదలైనది. విద్యాపరంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా బోధన మరియు బోధన వ్యూహాలు ఉండాలని సమర్ధవంతమైన బోధనను తరగతిలో కొనసాగించడానికి ఏ విధమైన సాంకేతికతను వినియోగించాలో ఉపాధ్యాయులకు శిక్షణ ద్వారా తెలియజేసి దానిని తరగతి గదిలో ఎలా అమలు చేయాలో తెలుసుకోవడానికి ఈ శిక్షణ కార్యక్రమం తోడ్పడుతుందని అలాగే ఆరు నుండి తొమ్మిదవ తరగతి వరకు సాంకేతిక విద్యకు సంబంధించిన పాఠ్యప్రణాళికను తరగతి గదిలో అమలుపరచుటకు ఉపాధ్యాయులను సన్నద్ధులను చేయడానికి ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం తోడ్పడుతుందని దీనితోపాటు క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు తమ బోధన వ్యూహాలను మార్చుకొని సులభతరంగా సమర్ధవంతమైన బోధనను కొనసాగించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను రాబట్టడానికి ఈ శిక్షణ కార్యక్రమం తోడ్పడుతుందని వారు తెలిపారు. కృత్రిమ మేధ కు నైపుణ్యాలకు పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి కేంద్రం ప్రయత్నం చేస్తున్నదని ఉపాధ్యాయులు డిజిటల్ విద్యాబోధన కూడా సమర్ధవంతంగా పాఠశాలలో వినియోగించడానికి ఈ శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందని వారు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ౖప్రసన్న గారు మరియు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు హాజరైనారు

# విద్యార్థి సంఘాలపై వడుప్స చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ



**నవంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

సమాజంలో విద్యార్థి సంఘాల పాత్రను, విద్యార్థి ఉద్యమాల పోరాటాలను అగౌరవపరుస్తూ వడుప్స చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు అన్నారు. విద్యార్థి సంక్షేమం కోసం విద్యార్థి హక్కుల కోసం విద్యార్థి సంఘాలు అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించినాయి. ఇలాంటి పోరాటాలు సాగించే క్రమంలో సమాజంలో ఈ ఉద్యమాలకు సహకరించే అందర్నీ కలిసి సహకరించాల్సిందిగా కోరుతూ ఉంటాం. విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహిస్తు సమాజంలో మార్పు కోసం పనిచేస్తూ ఉన్న విద్యార్థి నాయకుల పై ఒక్కొక్కరిపై పదుల సంఖ్యలో ఉద్యమ కేసులు నమోదయ్యాయి అయినప్పటికీ సమాజ మార్పు కోసం పనిచేస్తున్న స్థితి ఈ రాష్ట్రంలో ఉంది. ఇవాళ కేవలం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వాళ్ళు చేసే దోపిడిని విద్యా వ్యాపారాన్ని విద్యాసంఘాలు ప్రశ్నిస్తున్నారని అడ్డుకుంటున్నారు అని అక్కసు తో విద్యార్థి సంఘాలను వాటి పాత్రను బురద జల్లుతు కించపరుస్తూ విద్యార్థి సంఘాలకు ఉండే ప్రాముఖ్యతను దెబ్బతీయాలని చూస్తున్నారు. మేము అడుగుతున్నాం ఎంప్లాయిమెంట్ కోసం నిరుద్యోగంతో పాఠశాలలు పెట్టిన మీకు ఒక్క పాఠశాల సరిపోదా? ఎందుకు బ్రాంచీల పేర్లతో మూడు నుంచి ఐదు బ్రాంచ్లను నెలకొల్పుతున్నారు. మీ విద్య వ్యాపారం కోసం కాదా నిరుద్యోగంతో ప్రైవేట్ పాఠశాలలు పెట్టిన మీకు అన్ని బ్రాంచీలు ఎందుకు? ప్రైవేట్ పాఠశాలలు సేవారంగంలో నడపాలి కదా మరి సేవరంగంలో నడిపే పాఠశాలలో విద్య వ్యాపారంగా ఎందుకు మారుస్తున్నారు. కోట్ల రూపాయల ఆస్తులను ఎక్కడి నుంచి సంపాదిస్తున్నారు. ఎకరాలకు ఎకరాలు భూములలో సొంతభవనాలు ఎక్కడినుంచి నిర్మిస్తున్నారు. మీకు కోట్ల రూపాయలు ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో బయట పెట్టండి ప్రభుత్వ నిబంధనాల ప్రకారం ప్రైవేట్ స్కూల్స్ ని నడిపి మీరు ఈ ఆస్తులు ఎలా సంపాదించారు. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఫీజులు ఎంత తీసుకోవాలో మీ పాఠశాలలో ముందు బోర్డు పెట్టే దమ్ము మీకుందా? ప్రభుత్వ నిబంధనలకు భిన్నంగా మీరు ప్రభుత్వ జీవోలు ఉన్నాయని చెబుతూ పుస్తకాలు యూనిఫామ్ స్టేషనరీలకు సంబంధించి మీరు ఇప్పటివరకు అమ్మకాలు జరిపిన వాటి వివరాలని బహిర్గత పరుస్తూ పబ్లిషర్ ఇచ్చిన ఎంఆర్పి పై 50 శాతం డిస్కౌంట్ ఇస్తూ పుస్తకాలు స్టేషనరీ యూనిఫామ్ అమ్మబడును అని మీ పాఠశాల ముందు బోర్డు పెట్టే ధైర్యం మీకుందా? ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కుతూ బడ్జెట్ పాఠశాల ముసుగులో మీ చీకటి వ్యాపారాలను మీ దోపిడీని ప్రశ్నిస్తున్నారని అడ్డుకుంటున్నారని ఎంతో చరిత్ర కలిగిన విద్యార్థి సంఘాలని అబాసు పాలు చేయడం కోసం మీరు చేసే ప్రయత్నాలు ఎన్నడు విజయవంతం కావు నిజం నిప్పులాంటిది సమాజంలో విద్యార్థుల పాత్ర విద్యార్థి సంఘాల పాత్ర,విద్యార్థి ఉద్యమాల పాత్ర ఎంత ప్రాముఖ్యమైందో అందరికీ తెలుసు అన్నారు. కేవలం మీ వ్యాపారాల కోసం మీ లాభార్జన కోసం మీ పిల్లలని ప్రపంచ దేశాలకి పంపించి చదివించడం కోసం మీరు చేసే వ్యాపారాన్ని ఆపండి ఇప్పటికైనా విద్యార్థి సంఘాలని పాఠశాల లోనికి రానియం అనే బోర్డు కు బదులు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా మా పాఠశాలను నిర్వహిస్తామని బోర్డు పెట్టి దానిమీద మీరు తీసుకునే ఫీజుల వివరాలను మీరు అమ్ముకునే పుస్తకాల వివరాలు పెట్టండి సమాజంలో మార్పుకు బాటలు వేయండి మేము వెళ్తే కార్పొరేట్ స్కూల్స్ వస్తాయి అని మాట్లాడే మీకు మీరు కూడా కార్పొరేట్ పాఠశాల లాగే ఉన్నారు మీకు వాళ్లకి పెద్ద తేడా లేదు మీరు బ్రాంచ్ లు పెడుతున్నారు వాళ్ల బ్రాంచ్ లు పెడుతున్నారు. మరి మీ ఇద్దరి మధ్యలో తేడా ఏంటో మీరే వ్యక్తపరచాలి. వ్యక్తపరిచే దమ్ము మీకుందా? ఇప్పటివరకు విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గర దోచుకునే డబ్బులను మీరు ఎక్కడ ఖర్చు పెట్టారో మీ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నాం టీచర్స్ కి మీరు ఎంత వేతనం ఇస్తున్నారు బహిర్గత పరుస్తారా? ఆ దమ్ముందా ? మీరు విద్యార్థి ఉద్యమాలకు సహకరించిన ప్రతి రూపాయిని బహిరంగంగా ఏయే ఉద్యమాలకు ఖర్చు చేశాము రిపోర్టు ద్వారా బహిరంగంగా పెట్టడానికి మేము సిద్ధంగా ఉన్నాం. సేవ పేరుతో పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి మీరు దోపిడీ చేసి ఫీజుల రూపంలో వ్యాపారం రూపంలో వసూలు చేసిన డబ్బులపై పూర్తి ఆధారాలతో ఆడిట్ చేసి బహిరంగపరచడానికి మీరు సిద్ధంగా ఉన్నారా ! మీకు ధైర్యం ఉందా ? అని ప్రశ్నిస్తున్నాం అని వామపక్ష విద్యార్థి జేఏసీ నాయకులు అన్నారు. మీరు ఎంత విద్యార్థి ఉద్యమాల్ని వాటి ప్రాముఖ్యతను తగ్గిస్తూ బురద జల్లలని ప్రయత్నిస్తే విద్యార్థుల ఉద్యమాలు తారాజువ్వల పైకి ఎగసిపడతాయి, ఇప్పటికైనా మీ బురదజల్లే మాటలు తేనె పూసిన కత్తితో గొంతు కోసే మాటలు ఆపండి విద్యార్థి సంఘాలు ఎప్పుడు విద్యార్థుల సంక్షేమం కోసం హక్కుల కోసం పనిచేస్తాయి. గతాన్ని వర్తమానాన్ని కలుపుకొని ఉద్యమాలను నిర్వహిస్తాయి. విద్యార్థి సంఘాలుగా మా భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తాం. అని అన్నారు. ఈ ప్రకటన కార్యక్రమంలోమొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్.యు), గడ్డం నాగార్జున (ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్), హకీమ్ నవీద్(ఏ.ఐ.ఎస్.బి), భాషబోయిన సంతోష్ (ఏ.ఐ.ఎస్.ఫ్), బి.నరసింహారావు (పి.డి.ఎస్.యు),మంద శ్రీకాంత్ (ఎస్.ఫ్.ఐ) గార్లు పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.

# జూబ్లీహిల్స్ దెబ్బకు బిల్లా రంగాలు జిల్లాలు పట్టుకుని పర్యటిస్తున్నారు

## సీసీఐ ఎవరి ఆధీనంలో ఉన్నదో తెలియని అజ్ఞాని హరీష్ రావు

## 600 కోట్ల అవినీతి చేశాడని ఆరోపిస్తున్న కవిత మాటలకు సమాధానం చెప్పు హరీష్ రావు

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

**నవంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

బుధవారం హనుమకొండ డిసిసి భవన్ లో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ కె ఆర్ నాగరాజు, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య మరియు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ లు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూసంక్రాంతికి గంగిరెద్దులు ఆడుకోవడం తెలుగు సంప్రదాయం, కానీ ఈ సారి ముందుగానే బి ఆర్ ఎస్ నాయకులు వచ్చారు. కవిత ఇచ్చే స్ట్రోక్ లకు హరీష్ రావు కోమాలోకి వెళ్లారు. సిసిఎల్ ఎవరి పరిధిలో ఉందో కనీస అవగాహన లేని వ్యక్తి హరీష్ రావు. సిసిఐ తో చర్చలకు ముఖ్యమంత్రి ఉన్నారనే విషయం తెలిసి కపట వేషాలు వేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులను రెచ్చగొట్టి వారి చావులకు కారణం అయింది హరీష్ రావు, కేసీఆర్ కాదా? మళ్లీ ఇప్పుడు రైతులను రెచ్చగొట్టి తెలంగాణ రాష్ట్రంలో రైతులని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ తో చర్చలు జరిపి బుధవారం నుంచి పత్తి కొనుగులు ప్రారంభించింది. ఉనికిని చాటే ప్రక్రియలో బాగమే నిన్నటి హరీష్ రావు పర్యటన. బీజేపీ పార్టీకి లోపాయికారిగా పనిచేసే హరీశ్ రావు బీజేపీ నో విమర్శించడం అంటే బి ఆర్ ఎస్ పార్టీని ముంచడమే అని స్వయానా కవిత అంటుంది. హరీష్ రావు నువ్వు కవిత మాటలకు సమాధానం చెప్పు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దెబ్బకు మీ పరిస్థితి ఏంటో తెలంగాణ రాష్ట్రం చూసింది. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయనే నేపథ్యంలో బిల్లా రంగాల మాదిరి ఇద్దరు బయలుదేరారు. ఒకరు ఆదిలాబాద్ అని ఇంకొకరు వరంగల్ పట్టుకుని తిరుగుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన 2 ఏళ్లలో 70!! పనులను పూర్తి చేసినం కానీ నీకు కనపడవు. దౌర్జన్యాలు, దోపిడీలు, దోచుకు తినడం ఇవే మీ ప్రధాన వృత్తులు అందుకే మిమ్మల్ని వైట్ కలర్ రౌడీలు అంటున్నాం. మిత్రుడు వినయ భాస్కర్ కి సూచన చేస్తున్న ఈ దోచుకోవడాలు, దోపిడీ తగ్గించండి. ప్రజల ఉసురు తగులుతుంది బిడ్డ తస్మాత్ జాగ్రత్త.. ఈ మీడియా సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలి

## టీఎస్ యుటిఎఫ్

**ధర్మసాగర్ నవంబర్ 19 (ప్రభాతవార్త):**

ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న 5 విడతల కరువు బత్యాన్ని వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు డిమాండ్ చేశారు .బుధవారం ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ నిర్వహించారు. పెద్ద పెండ్యాల తాటికాయల ధర్మసాగర్ బాలికలు మల్లక పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పి ఆర్ సి కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని డైట్ కళాశాలలో బీఈడీ కళాశాలలో బోధన సిబ్బందిని నియమించాలని డిప్యూటీ డీఈవో డీఈవో పోస్టులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో(010) హెడ్ కింద వేతనాలు మంజూరు చేయాలని గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలని కేజీబీవీ మహిళా సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల బాధ్యులు సురేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత..

## జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్..

**ప్రభాతవార్త సుబేదారి::**



వయో వృద్ధులను వ ు న ం ద ర ం ం గౌరవించుకోవడం బాధ్యత అని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) వై.వి. గణేష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్స వం( ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఓల్డర్ పెన్షనర్స్ )ను జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డీఆర్వో వై. వి.గణేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. వయో వృద్ధులను గౌరవించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. నిరాదరణ గురవుతున్న వయోవృద్ధుల కొరకు ఓల్డేజ్ హోమ్స్ ఉన్నాయని, అలాగే తల్లి తండ్రులని పట్టించుకోని వారి పిల్లలపైన తల్లి తండ్రుల పోషణ, సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్డీవో ట్రిబ్యునల్ ద్వారా వయో వృద్ధులను పట్టించుకోని పిల్లల నుండి రూ. 10 వేల వరకు నెలవారి మెయింటెనెన్స్ ఖర్చులకు వయో వృద్ధులకు ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, అడిషనల్ డిఎంహెచ్ వో మదన్ మోహన్ రావు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, సీడీపీఓలు విశ్వజ, స్వరూప, ఉమ, సూపర్వైజర్స్, ఎఫ్ ఆర్ వో రవికృష్ణ, ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితా రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, డిజేబుల్ హాస్టల్ వార్డెన్ శ్వేత, ఉష, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తేజశ్వి, రజిత, రాజేష్,స్టాఫ్ నర్స్ సుమలత ,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ ప్రభాకర్ రెడ్డి, రామమూర్తి, నర్సయ్య, నర్సింహులు, సమ్మయ్య, అసోసియేషన్ దేవాచారి, యుగేందర్, రాజేందర్, పీఎల్ఎన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ఐనవోలు,ప్రభాతవార్త



మండల కేంద్రంలో  గల తెలు గు తల్లి విగ్రహం సెంటర్ వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ..ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరా గాంధీ భారతదేశానికి అందించిన గొప్ప సేవలను  కొ నియాడారు.ఈ కార్యక్రమంలో  నాయకులు పోలేపల్లి బుచ్చి రె డ్డి,కట్కూరి స్వామి,అధికార ప్ర తినిధి కొత్తూరు సునీల్, మహి ళా అధ్యక్షురాలు  ఇల్లందుల ఎ లీషా ,ఎస్సీ సెల్ మండల అధ్య క్షులు యాకార సాంబయ్య, మై నార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.ర హీం పాషా ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాకిటి సంపత్ రెడ్డి , కుమారస్వామి, బోల్లపల్లి పర మేష్ గౌడ్ , టెంపుల్ డైరెక్టర్  బ రిగల ఆనందం,మాజీ సర్పంచ్  జన్ను కుమారస్వామి, పోలప ల్లి సంపత్ , పెండ్లి సంపత్, తిరుపతి రెడ్డి ,వీరస్వామి, నరసయ్య గారు,గడ్డం మురళి గౌడ్ ,బరిగల మహేందర్థ్ యాకుబ్ పాషా  తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగల నుండి నిప్పు రవ్వల పడి పంట నష్టం

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 19



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ రహీముద్దీన్ వ్యవసాయ పొలంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఫీజు కొట్టివేయడంతో  నిప్పులు చెలరేగి కోతకు వచ్చిన దశలో ఉన్న సుమారు అరెకరం పొలం కాలి బూడిదైంది. స్థానిక రైతులు గమనించి మంటలు ఆర్పి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు లు కోరుతున్నారు.

## రక్త హీనత రహిత సమాజ నిర్మాణమే బివిపి లక్ష్యం

హసన్ పర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త.

రక్తహీనత రహిత సమాజ నిర్మాణమే  భారత్ వికాస్ పరిషత్ (బివిపి) లక్షమని కేర్ ఫార్మసి కళాశాల డైరక్టర్, బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు .డి. సుధీర్ కుమార్ అన్నారు. బుధవారం దామెర మండలం ఒగ్లాపూర్ లోని కేర్ పార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసి వారోత్సవాల్లో భాగంగా బివిపి ఓరుగల్లు శాఖ అధ్వర్యంలో అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తహీనత అవగాహన కార్యక్రమంలో సుధీర్ కుమార్ మాట్లాడారు. రక్తహీనత అనే సమస్య ముఖ్యంగా మహిళల్లోనే అధికంగా ఉంటుందనీ, పౌష్టి కాహారం, వ్యాయామం తదితర మంచి అలవాట్లను పెంపొందించుకోవటం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చన్నారు. అనంతరం బివిపి కార్యదర్శి కె. సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు ఆరోగ్యం విషయంలో ఇతరులకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా 2 24 మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి 65 మంది విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు . వారికి ఐరన్ , కాల్షియం , విటమిన్ టాబ్లెట్స్ అందించారు .ఈ కార్యక్రమంలో బివిపి బాధ్యులు ఎం. సంతోష్ రెడ్డి, స్నిగ్ధ అమీన తదితరులు పాల్గొన్నారు.




## మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు**

.హసన్ పర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త.



వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రతి చోట ప్రధానంగా మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష      ్యమని వద్దన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు పేర్కొన్నాడు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని చింతగట్టు 65వ డివిజన్ స్మశాన వాటిక లో కనీస మౌలిక వసతుల కోసం 18 లక్షల రూపాయల నిధులతో పనులకు బుధవారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజును చింతగట్టు కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్తులు గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశంసిస్తూ మాట్లాడాడు. విలీన గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రతి డివిజన్ లో అభివృద్ధి పనులుకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నాడు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని అన్నాడు. ప్రజలకు అవసరమైన ప్రతి చోట మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్మశాన వాటికలు కూడా ప్రజా జీవనంలో ఒక ముఖ్యమైన భాగం. ఇక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీరు, విద్యుత్, కూర్చునే సదుపాయం, షెడ్లు, టాయిలెట్లు వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తానన్నాడు..18 లక్షల రూపాయల నిధులతో ప్రారంభించిన ఈ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నాడు. ప్రజల సమస్యలు  పరిష్కరించడం నా బాధ్యత. మీ అందరి ఆశీర్వాదాలతో మరింత అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తాను ఎమ్మెల్యే హామీ ఇచ్చాడు చింతగట్టు గ్రామ స్మశానవాటికలో శుభ్రత, వెలుతురు, నీటి సదుపాయం, సమావేశ శాల తదితర మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు గౌరవప్రదమైన అంతిమక్రియల నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా త్వరితగతిన పనులు పూర్తి చేస్తాము. అభివృద్ధి అన్నది పట్టణం–గ్రామం తేడా లేకుండా ప్రతి ఇంటికీ చేరే వరకు మా కృషి కొనసాగుతుందన్నాడు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏరుకొండ శ్రీనివాస్, రాజ మల్లమ్మ, బిళ్ళ ఉదయ రెడ్డి, స్వాతి లతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

## కష్టకాలంలో తోడు తోటి మిత్రుల సహాయం

హసన్ పర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త.

అనేక ఏళ్లపాటు కలిసి ఉన్న మిత్రులు తోటి మిత్రునికి కష్టంలో తోడుగా ఉండి, నష్టంలో సహాయంగా ఉన్నప్పుడే ఆ స్నేహానికి విలువ ఉంటుందని హసన్ పర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 20002001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మిత్రబృందం నిరూపించింది. అనుకోని సమస్యలు ఎదురై, మానసిక ఒత్తిడి తట్టుకోలేక బలన్మ రా నానికి పాల్పడిన కాలే తిరుపతి కుటుంబ సభ్యులకు మిత్రబృందం 120000 రూపాయలను అందజేసి స్నేహం విలువ పెంచారు. ఇట్టి రూపాయలను సుకన్య యోజన పథకంలో డిపాజిట్ చేసి తిరుపతి పిల్లలకు భరోసాగా నిలబడ్డ మిత్ర బృందాన్ని తిరుపతి కుటుంబ సభ్యులు అభినందించారు. సహాయం చేసిన వారిలో గోపరాజు రాజకుమార్, కనపర్తి రాజు, మేకల రాజేందర్, సింగినేని రవి ప్రసాద్ పిట్టల రామ్ కుమార్, గంగారపు శ్రీకాంత్, గుండ మీద శ్రీకాంత్, జల్లి రాజు, తాళ్ల అనిల్, తౌటం రాజ్ కుమార్, కొత్తపల్లి లక్ష్మణ్, మేకల తిరుపతి, అంబాల రమేష్ మేడం నాగరాజు తదితరులు ఉన్నారు.



## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**

ఐనవోలు,ప్రభాతవార్త




మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని వర్ధన్నపే ట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.బుధవారం మండ లంలోని కక్కిరాలపల్లి గ్రామం లో రోటరీ క్లబ్ వారి సహకా రంతో కుట్టు శిక్షణ పొందిన మ హిళలకు పది కుట్టు మిషన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడారు.మహిళలు ఆర్థిక స్వ లంబన సాధించడం సంతోషక రమన్నారు.మహిళల స్వయం ఉపాధితో కుటుంబ అభివృద్ధి గ్రామ అభివృద్ధికి దోహదప డుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కోరే చంద్రమోళి, గణేష్ కుమార్,హరినాథ్, కుమార్ స్వామి,మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డి, బం డి మహేందర్,గ్రామ పార్టీ అధ్య క్షులు పైండ్ల సంపత్,ప్రజాప్రతి ని ధులు,నాయకులు,త దితరులున్నారు.

## లెట్స్ ఎంట్రిచ్ అవర్ ఇంగ్లీష్ "అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ స్నేహ శబరిష్

ప్రభాత వార్తా సుబేదారి:



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థులలో ఆంగ్లభాష నైపుణ్యాలను పెంపొందించడానికి కోసం గౌరవ హనుమకొండ జిల్లా కలెక్టర్ గారి యొక్క ఆలోచన మేరకు లెట్స్ ఎన్రిచ్ అవర్ ఇంగ్లీష్ అనే 30 రోజుల కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ హనుమకొండ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్ ఒక మాడ్యుల్ రూపొందించి ఈ రోజు నుండి 14 మండలాలలోని కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ కి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 30 రోజుల్లో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థులు మాట్లాడడం మరియు చదవడం నైపుణ్యాలను పెంపొందించడం కోసం రూపొందించినటువంటి మాడ్యూల్ ఈరోజు కలెక్టర్ గారు తన చాంబర్లో ఆవిష్కరించడం జరిగింది. కలెక్టర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి బిడియం లేకుండా ఆంగ్లంలో సులభంగా మాట్లాడేటటువంటి యాక్టివిటీస్ ఇందులో చేర్చడం జరిగిందని అలాగే ఇట్టి మాండ్యుల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ ఉపయోగించి హనుమకొండ జిల్లా లో అత్యుత్తమమైనటువంటి ఫలితాలను తీసుకొని రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ వెంకట్ రెడ్డి గారు, క్వాలిటీ కోఆర్డినేటర్ డాక్టర్ బండారు మన్మోహన్ గారు మాడ్యూల్ రూపకర్తలైనటువంటి శ్రీమతి రోజా రాణి, శ్రీమతి పద్మావతి, పండరీ వాసు, కోలా రవికుమార్, సంపత్ మరియు మహిపాల్ పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

బాలల దినోత్సవం పురస్కరించుకొని గంభీరావుపేట మండలం గజ సింగవరం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారమ స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాల చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించి అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మలోత్ రవి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ, వినయంతో చదువు నేర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. ఉపాధ్యాయులు పాశం తిరుపతి, ఎర్ర అంజయ్య, ఎర్ర సత్యనారాయణ, శాంత , సురేష్, సుమలత, రమ్య లతోపాటు విద్యార్థిని విద్యార్థులు  పాల్గొన్నారు.